వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 19, అక్టోబర్ 2024 16 పేజీలు

## సజావుగా గ్రూప్ పరీక్షల నిర్వాహణకు సన్నద్ధం కావాలి

### తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి





2లో...

ప్రభాతవార్త-సుబేదారి: జిల్లాలో గ్రూప్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు.

# కుల గణనకు కసరత్తు

- విడుదల కానీ మార్గదర్శకాలు
- సిబ్బంది వివరాల సేకరణ
- 60 రోజుల్లో కుల గణన పూర్తి చేసేందుకు చర్యలు
- 24 నుంచి బహిరంగ విచారణ
- ఓటర్ జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే
- అన్ని వర్గాల కుటుంబాల వివరాల సేకరణ



16 లో..

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త: బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కుల గణనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బీసీలకు ఐక్యంగా ఉద్యమించి కుల గణన విషయంలో విజయం సాధించారు. ప్రభుత్వము ఇచ్చిన హామీ నిలుపుకోవాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు.

## కేంద్ర, రాష్ట్ర పథకాలు సకాలంలో

# లబ్దిదారులకు అందాలి



2లో..

- మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్
- దిశా సమావేశానికి హాజరైన గ్రేటర్ వరంగల్ మేయర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం జిల్లాలోని లబ్దిదారులకు సకాలంలో అందేలా అధికారులు చూడాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపి బలరాం నాయక్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం జరిగింది.

## ఆయిల్‌ఫామ్ సాగు జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



2లో...

జనగామ టౌన్, అక్టోబరు 18 ప్రభాతవార్త : జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు ప్రగతిపై శుక్రవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతీ ఒక్కరిని ఎఈఓలను ఆయిల్‌ఫామ్ సాగుపైన కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత జూలై 27న సమీక్ష నిర్వహించినప్పటి నుంచి శుక్రవారం వరకు జరిగిన ప్రగతిపై సమీక్షించి మూడు నెలల్లో 300 ఎకరాల ప్రగతి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రగతి ఇంకా మెరుగుపడాలని సూచించారు. ప్రతి ఏఈఓకి నెలకు ఐదుఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించారు.

## నమ్మి నట్టేట మునిగిన

# రైతులు

### రూ. 4 కోట్ల వడ్డీ డబ్బులు చెల్లించకుండా టోకరా

చిట్యాల, అక్టోబర్ 18, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని క్రోసూరుపల్లి శివారులో గతంలో ఏర్పాటు చేసిన కాకతీయ కాటన్ ఇండస్ట్రీ యజమాని రైతులకు మాయమాటలు చెప్పి రూ 4 కోట్ల వడ్డీ డబ్బులను చెల్లించకుండా టోకరా చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

- కాకతీయ జిన్నింగ్ మిల్లు యజమాని నిర్వాహకం
- రైతులకు శాపం
- మిల్లు ఎదుట రైతుల దీక్ష
- పోలీసుల రంగ ప్రవేశం
- ఎస్సై హామీతో రైతుల దీక్ష విరమణ

2 లో..



# ఆయిల్‌ఫామ్ సాగు జిల్లా మొదటి స్థానంలో ఉండాలి

మొదటి పేజి తరువాయి...

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత జూలై 27న సమీక్ష నిర్వహించినప్పటి నుంచి శుక్రవారం వరకు జరిగిన ప్రగతిపై సమీక్షించి మూడు నెలల్లో 300 ఎకరాల ప్రగతి సాధించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రగతి ఇంకా మెరుగుపడాలని సూచించారు. ప్రతీ ఏఈఓకి నెలకు 5ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించారు. అలాగే ఆయిల్ సీడ్ సిబ్బంది ప్రతీ ఒక్కరు నెలకు వంద ఎకరాల లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. ఏఈఓలు ఆయిల్‌ఫెడ్, ఉద్యాన అధికారులు ప్రతీ మంగళవారం రైతు వేదికలలో జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి విధిగా హాజరై రైతులతో మాట్లాడి వారికి క్షేత్ర సందర్శన చేసి కొత్త రైతులను ఎంపిక చేయాలని సూచించారు. బిందు సేద్యంపై సమీక్షిస్తూ ప్రతీ కంపెనీ వారి లక్ష్యాలను విధిగా పూర్తి చేయాలని, అలాగే ప్రతీ కంపెనీ ఈనెల 125ఎకరాల చొప్పున లక్ష్యంగా పెట్టుకొని నెరవేర్చాలన్నారు. ఆయిల్‌ఫామ్, బిందుసేద్యం పథకాలపై ప్రతీ ఏవో మండలస్థాయిలో క్రమం తప్పకుండా సమీక్షించాలని తెలియచేశారు. మండలస్థాయిలో ఏవోలు, ఏఈఓలు



ఆయిల్‌ఫెడ్ సిబ్బంది ప్రతీ శనివారం సమీక్షించుకోవాలని తెలియచేశారు. ఈ సమీక్ష సమావేశానికి డీఏవో, డీహెచ్ఎస్ఓ, ఏఓ, హెచ్ఓ, ఆయిల్ సీడ్ సిబ్బంది కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు.

# కేంద్ర, రాష్ట్ర పథకాలు సకాలంలో లబ్దిదారులకు అందాలి







మొదటి పేజి తరువాయి...

గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కె.ఆర్.నాగరాజు, కలెక్టర్ డా.సత్యశారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, మున్సిపల్ చైర్ పర్సన్లు గుంటి రజిత, అంగోతు అరుణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి బలరాం నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రగతి పనుల లక్ష్యాలను సంబంధించి పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల విభాగం, గ్రామీణ అభివృద్ధి, మెప్మా, రోడ్లు భవనాలు, జిల్లా పరిషత్, గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, విద్య, గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, జిబ్ల్యుఎంసి, మున్సిపల్ తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, నేషనల్ ఫుడ్ సేఫ్టీ, నేషనల్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం, దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన, స్వచ్ఛభారత్, గ్రామీణ్, ప్రధానమంత్రి కృషి సించాయి యోజన, అమృత్ 2.0, స్మార్ట్ సిటి, హృదయ్, 15వ ఆర్థిక సంఘం, ఎంపిల్యాడ్స్, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ ఫోర్టల్, పిఎంఈ జీపి, జాతీయ రూరల్, అర్బన్ మిషన్ పథకాల పురోగతిపై కూలంకషంగా సమీక్షించారు. ఈ ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాబట్టుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారంతో జిల్లాను ప్రగతి పథకంలో తీసుకెళ్లామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్థం అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్దిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు నేరుగా పథకం కింద జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఉపాధి కూలీకి 100 పని దినాలు కల్పించాలన్నారు. జిల్లా శిశు సంక్షేమ శాఖలో అంగన్‌వాడీ సహాయకుల పోస్టులు ఖాళీలు భర్తీ చేయడానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. సివిల్ సప్లై ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ పటిష్టంగా జరగాలని, బియ్యాన్ని అక్రమ రవాణాకు పాల్పడే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలన్నారు. పబ్లిక్ హెల్త్ ద్వారా గ్రేటర్ వరంగల్ నగరంలో పైపులైన్‌లో లీకేజీలు అధికంగా ఉండి నగర వాసులు కొన్ని ప్రాంతాల్లో మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్న దృష్ట్యా పబ్లిక్ హెల్త్, బల్దియా అధికారులు సమన్వయంతో పరిష్కరించాలన్నారు. నర్సంపేటలో కృషి విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడానికి చర్యలు తీసుకోవడంతో పాటు రేషనలైజ్ చేయాలన్నారు. స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న పనుల్లో వేగం పెంచి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్యం అందించడంతో పాటు అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంజూరైన 3 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కోరిన విధంగా గ్రేటర్ వరంగల్‌లోని 14వ డివిజన్‌లో ఏనుమాముల మార్కెట్ వద్ద యుపిహెచ్‌సి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలి సదుపాయలు కల్పించాలన్నారు. జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం కింద వరంగల్ జిల్లా కు లక్షల ఎకరాల్లో సాగునీరు అందించనున్న దృష్ట్యా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

**నగర మేయర్ మాట్లాడుతూ...** స్మార్ట్ సిటి పథకం కింద రూ. 944.67 కోట్ల రూపాయల వ్యయంతో 108 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో 49 పనులు పూర్తి అయ్యాయని, మిగతా 59 పనులు పురోగతి దశలో ఉన్నాయన్నారు. స్మార్ట్ సిటీ పనుల గడువు జులై 2024 నాటికి ముగుస్తుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి గడువును మార్చి 2025వరకు పెంచడంపై మేయర్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా వేసిన మంచినీటి పైపులైన్లు లీకేజీ అవడం వలన మంచినీటి సరఫరాలో ఇబ్బందులు కలుగుతున్నాయని, ఈ సమస్య పరిష్కరించుటకు మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కోరారు.

**కలెక్టర్ డా.సత్యశారద మాట్లాడుతూ ..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం చేయాలన్నారు. విద్యార్థులు లేని పాఠశాలలను రేషనలైజ్ చేస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు దొంతి మాధవరెడ్డి, కెఆర్.నాగరాజు, తమ నియోజక వర్గాల్లోని పలు సమస్యలను దిశకమిటి చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకోవాలి

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18 ప్రభాతవార్త :** జూనియర్ సీనియర్ విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందించుకోవాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డా.వుల్లారమేష్ అన్నారు. శుక్రవారం కళాశాల ఆడిటోరియంలో బీఏ విభాగం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల మధ్య స్నేహబంధాలు పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల మధ్య వైరుధ్యాలు ఉండకూడదని, తాను చదువుకోవానికి వచ్చిన విద్యార్థులమని భావించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సామాజిక శాస్త్రాల బోధన అధ్యాపకులు డా.భిక్షపతి, డాక్టర్ ఆర్.ఆదిరెడ్డి, డా.శ్రీధర్‌కుమార్, డా.చారి,



డా.సుచరిత, డా.మాధవి, డా.శేషు, డా.సంజీవ్, డా.చందులాల్, జాస్మిన్, డా.సదాశివ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మి నట్టేట ముసిగిన రైతులు

మొదటి పేజి తరువాయి...

అప్పటికి కాకతీయ కాటన్ ఇండస్ట్రీని వేలం ద్వారా మరో యజమాని దక్కించుకోవడంతో కథ అడ్డం తిరిగింది. గత ఆరు సంవత్సరాలుగా కాకతీయ కాటన్ ఇండస్ట్రీ యజమాని తోట ప్రసాద్ తమ వద్ద పత్తిని కొనుగోలు చేసి, డబ్బులు వాయిదాల పద్ధతిలో చెల్లిస్తామని, నమ్మబలికి తమను నట్టేట ముంచినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిల్లు నిర్మాణం కోసం బ్యాంకులు ద్వారా తీసుకున్న అప్పులు యజమాని చెల్లించకపోవడంతో నోటీసుల జారీ అనంతరం మిల్లు, ఆతని స్థిరాస్తులను బ్యాంకు అధికారులు వేలం వేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జమ్మికుంటకు చెందిన ఓ ప్రముఖ వ్యాపారి కాకతీయ కాటన్ ఇండస్ట్రీస్‌ని రూ. 3 కోట్ల 7 లక్షల దక్కించుకున్నట్లు తెలిపారు. టెండర్ల ద్వారా మిల్లును దక్కించుకున్న యజమాని, బ్యాంకర్లతో కుమ్మక్కై అతి తక్కువ ధరకు ఇండస్ట్రీని దక్కించుకొని మరమత్తులు చేపడుతున్నట్లు రైతులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు నిరసనకు దిగడం విస్మయానికి గురిచేస్తుంది. అయితే కాకతీయ కాటన్ మిల్ ఇండస్ట్రీ యజమాని రైతులకు చెల్లించాల్సిన అప్పులు చెల్లించే వరకు, ఇండస్ట్రీని ప్రారంభించవద్దని, తమకు న్యాయం జరిగే వకు పోరాటాలను ఉధృతం చేస్తామని రైతులు భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్నా ఎస్ఐ శ్రావణ్ కుమార్ తన సిబ్బందితో వచ్చి రైతులను చెదరగొట్టేందుకు ప్రయత్నం చేశారు. తమ కూతుళ్ళ పెళ్లిళ్ల కోసం యజమాని వద్ద దాచిన డబ్బులను యజమాని కాజేసి చెల్లించకుండా కూడాయించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. అప్పటివరకు టెండర్ల ద్వారా ఇండస్ట్రీని దక్కించుకున్న యజమాని సైతం పనులను ప్రారంభించకుండా ఉండాలని డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసనకు దిగిన రైతులను బుజ్జగించారు. ససేమీరా అనడంతో ఎస్ఐ శ్రావణ్ కుమార్ రంగంలోకి దిగి రైతులను శాంతింప చేసేందుకు యత్నించారు. రైతులు తాము నష్టపోయిన పరిస్థితులను ఎస్ఐ శ్రావణ్ కుమార్‌కు వివరించారు. కాకతీయ కాటన్ మిల్లు యజమాని, మాయమాటలు చెప్పి రైతులను మోసం చేశారని గ్రహించిన ఎస్ఐ, అతన్ని సోమవారం నిజనిర్ధరణ కోసం రావాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. బ్యాంకు ద్వారా రుణాలను చెల్లించకపోవడంతో నోటీసుల అనంతరం సీజ్ చెయడం జరిగిందని, బ్యాంక్ డబ్బులు చెల్లించకపోవడం వల్ల వేలంలో జమ్మికుంట యజమాని మిల్లును రూ. 3 కోట్ల 7 లక్షలకు సొంతం చేసుకున్నట్లు వివరించారు. కాటన్ ఇండస్ట్రీ వేరొకరు దక్కించుకున్నాక, రైతులు చేసే నిరసన నిష్ప్రయోజనమని రేతులకు నచ్చ చెప్పారు. చివరగా రైతుల నష్టపోయిన పరిస్థితులను ఆకలింపు చేసుకున్న ఎస్సై శ్రావణ్ కుమార్ కాకతీయ కాటన్ మిల్లు యజమాని తోట ప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడి సోమవారం ఇండస్ట్రీ ఆవరణంలో చర్చలు జరపాల్సిందిగా కోరారు. ఇందుకు యజమాని ప్రసాద్‌ను వచ్చి సమాధానం చెప్పాలని ఆదేశించారు. ఎస్సై శ్రావణ్ కుమార్ ఇచ్చిన హామీతో రైతులు సంతృప్తిని వ్యక్తం చేసి, నిరసన కార్యక్రమాన్ని విరమింపజేశారు. కార్యక్రమంలో రైతులు ఆకుల రవీందర్, కోడల రవీందర్, సంజీవ్, అల్లం లక్ష్మి, ర్యాకం భాగ్యమ్మ, బత్తిని యాదమ్మ, గోపగాని సదానందం, అల్లం రామయ్య, కొత్తూరి నరసింహరెడ్డి, బిక్కు సుబ్బారావు, వెంకట్రావు, సదాశివరావు, అబ్బా రవి, మక్కిన శివయ్య, బిక్కి ప్రభాకర్, చిలుకల రాజయ్య, ఎస్కే యూసుఫ్ వీధితోపాటు సుమారు 30 మంది రైతులు పాల్గొన్నారు.

## సజావుగా గ్రూప్ పరీక్షల నిర్వాహణకు సన్నద్ధం కావాలి

మొదటి పేజి తరువాయి...

శుక్రవారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమషన్ చైర్మన్ ఎం.మహేందర్‌రెడ్డి, గ్రూప్ పరీక్షల నిర్వాహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. నవంబర్ 17, 18వ తేదిలలో నిర్వహించు గ్రూప్ 3 పరీక్షలు, డిసెంబర్ 15, 16వ తేదిలలో నిర్వహించు గ్రూప్-2 పరీక్షల నిర్వాహణ కోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రూప్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటిలోగా పూర్తి చేయాలని కమీషన్ చైర్మన్ కలెక్టర్లను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల ధృవీకరణ పూర్తియన తర్వాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నా పత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజినల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. గ్రూప్ 3 పరీక్షకు 3 పేపర్లు, గ్రూప్ 2 పరీక్ష 4 పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్3 పరీక్షకు 83 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10మంది సీనియర్ జిల్లా స్థాయి అధికారులను నియమించడం జరిగిందని పరీక్షా కేంద్రాలు పరిశీలించి వెంటనే అప్‌లోడ్ చేస్తామని, 2 స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, పోలీస్, రెవిన్యూ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

**-నిందితుని నుండి రూ. 16,94,000సొత్తు స్వాధీనం**

**-నిందితున్ని రిమాండ్‌కు తరలింపు**

**-చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను**

**-అభినందించిన జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**




**మహబూబాబాద్,అక్టోబర్18,(ప్రభాతవార్త):** చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను అరెస్ట్‌చేసినట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. శుక్రవారం స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎస్పి వివరాలు వెల్లడిస్తూ జిల్లాలోని బయ్యారం మండలానికి చెందిన ఆంగోతు విక్రమ్ డిగ్రీ చదువుతున్న సమయంలో సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి డబ్బులు పోగొట్టుకొని అప్పుల పాలైయ్యాడు. పోగొట్టుకున్న డబ్బులు తిరిగి సంపాదించాలని సెల్‌ఫోన్‌లో చైన్‌స్నాచింగ్ సీన్లు చూసి తానుకూడా అదేరీతిలో డబ్బులు సంపాదించాలనుకున్నాడు. గత సంవత్సరం తన తండ్రి యొక్క హీరో స్పెండర్‌ప్లస్ బైక్‌పై ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో తిరుగుతూ ఒంగరిగా వెళ్లే మహిళల మెడలో ఉన్న బంగారు వస్తువులను లాక్కొని దొంగతనాలకు పాల్పడేవాడు. గొలుసు దొంగతనాలకు వెళ్లేటప్పుడు తన బైక్‌ను ఎవరు గుర్తుపట్టకుండా నెంబర్‌ప్లేట్‌ను తొలగించి ముఖానికి మాస్క్ ధరించి చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడేవాడు. ఇప్పటి వరకు మహబూబాబాద్ పట్టణంలోని కృష్ణకాలనీలో ఒకటి, బ్యాంకు కాలనీలో రెండు, కంకరబోడు ఏరియాలో ఒకటి మొత్తం 4కాగా, ఖమ్మం టౌన్ ఏరియాలో 7గొలుసు దొంగతనాలు చేసాడు. తాను దొంగలించిన బంగారు ఆభరణాలను విక్రయించడానికి శుక్రవారం ఉదయం 6గంటలకు బయ్యారం నుండి మహబూబాబాద్ వస్తుండగా స్థానిక ఆర్టీగార్డెన్స్ వద్ద పోలీసులు తనిఖీ చేస్తున్న క్రమంలో వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వెంబడించి పట్టుకొని అతన్ని విచారించగా జిల్లాలో గత కొన్ని రోజుల నుండి జరుగుతున్న దొంగతనాలు తానే చేసినట్లు ఒప్పుకోగా అతన్ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అతని వద్ద 22.4తులాల బంగారు ఆభరణాలు, హీరో స్పెండర్‌ప్లస్ బైక్, ఒప్పొ స్మార్ట్‌ఫోన్, మణప్పురం గోల్డ్‌లోన్ నందు తాకట్టులో ఉన్న బంగారు వస్తువులు 33గ్రాములు మొత్తం వస్తువుల విలువ 16,94,000/- ఉంటుందని తెలిపారు. అతనిపై సస్పెక్ట్‌షీట్, పీడి యాక్టు పెట్టి నిఘా పెంచనున్నట్లు తెలిపారు. ప్రజలకు గుర్తుతెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు అధనపు ఎస్పి చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావుల ఆధ్వర్యంలో ఈ కేసులో విశ్వసనీయ సమాచారం సేకరించి నేరస్తున్ని పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.దేవేందర్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ హతిరాంనాయక్, సిసిఎస్ ఎస్సై తాహెర్‌బాబా, ఎస్సై బి.విజయ్‌కుమార్, సిబ్బంది నరేష్, బాలు, హెచ్.జి మధుసూదన్‌రెడ్డిలను జిల్లా ఎస్పి అభినందించారు.

-గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఫోన్ వస్తే ఎవరు మాట్లాడకూడదని అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్పి అన్నారు. ప్రజలను ఆశపెట్టడానికి వినూత్నరీతిలో ఫోన్‌లు చేస్తూ లక్కీ డ్రా వచ్చిందని, బ్యాంకు లోన్ వస్తుందని తదితర కారణాలతో ఫోన్‌లు చేసి ఖాతా వివరాలు అడిగితే ఎవరు ఇవ్వకూడదని ముఖ్యంగా ఓటిపిలు, ఆధార్ నెంబర్లు చెప్పకూడదని సూచించారు.



# యువత క్రీడల్లో రాణించాలి

**నెక్కొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త**

నెక్కొండ మండలం గొట్లకొండ గ్రామంలో శ్రీసంత్‌సేవాలాల్ మహరాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల క్రికెట్ క్రీడోత్సవాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలిచిన మొదటి బహుమతి 10వేల రూపాయలతో పాటు షీల్డ్ బహూకరించారు. రెండో బహుమతి నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ 5000 రూపాయలతో పాటు బహుమతి అందించారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు చల్ల శ్రీపాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, కున్సోతు నైజాం, పోలిశెట్టి భాను ప్రకాష్, ఎర్ర వెంకన్న, కున్సోతు శంకర్, గొట్లకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య జనార్ధన్, మాలో శివలా ల్, సంతు సేవాలాల్ మహరాజ్ యూత్ అధ్యక్షుడు గుగులోతు వెంకన్న, ఉపాధ్యక్షుడు దరంసోతు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్‌స్టేషన్ ఆవరణలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**- కాపాడబోయిన పోలీసులకు గాయాలు**

**పాలకుర్తి, అక్టోబరు 18 (ప్రభాతవార్త) :** కుటుంబ కలహాల నేపథ్యంలో భార్యాభర్తలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా సదరు వ్యక్తితోపాటు అతడిని కాపాడబోయిన ఎస్ఐ, కానిస్టేబుళ్లు గాయపడిన సంఘటన పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ఆవరణలో నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకలతండాకు చెందిన లకావత్ శీను అతని భార్య రాధిక మధ్య కొంతకాలంగా కుటుంబ కలహాలు చెలరేగుతున్నాయి. దీంతో భర్త వేధింపులు భరించలేక మనోవేదనకు గురైన భార్య రాధిక పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈక్రమంలో శ్రీనును పోలీసులు పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. ఈసందర్భంగా భార్యభర్తలిద్దరికి పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో ఒక్కసారిగా శ్రీను తన వాహనంలోని పెట్రోల్ తీసి తన ఒంటిపై పోసుకుని అంతటితో ఆగకుండా వెంటనే నిప్పంటించుకున్నాడు. ఈ హఠాత్ పరిణామంతో అక్కడే ఉన్న ఎస్ఐ సాయిప్రసన్నకుమార్, కానిస్టేబుల్ రవీందర్‌లు ఇద్దరు కాపాడబోయి గాయపడ్డారు. అనంతరం క్షతగాత్రుడు శ్రీనును మెరుగైన వైద్యంకోసం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈసంఘటనపై ఏసీపీ నర్సయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## నేరాలు-దారుణాలు

# మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

**నెక్కొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త**




నెక్కొండల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా వాక్ ఫర్ ఫ్రీడమ్ శ్రీధరణి స్వచ్ఛంద సేవ సంస్థ హన్మకొండ వారి ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలనపైన అవగాహన నిమిత్తం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్ మాట్లాడుతూ ఇప్పుడున్న సమాజంలో అనేక ప్రాంతాలలో మానవ అక్రమ రవాణా ఘటనలు ఎక్కువయ్యాయి. సమాజంలో ఏర్పడకుండా నేరగాళ్ల రోజు రోజుకి పెరిగిపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా ఉండటానికి, విద్యార్థులలో ప్రజలల్లో సరైన అవగాహన నిమిత్తం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. నెక్కొండ మండల కేంద్రంలో అక్టోబర్ 19వ తేది 2024న మానవ అక్రమ రవాణాపై 200 మంది యువత విద్యార్థిని విద్యార్థులతో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించాలని వాక్ ఫర్ ఫ్రీడమ్, శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నాము. పోలీసు విద్య వైద్య, ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల సౌజన్యంతో అక్టోబర్ 19 ఉదయం 10గంటలకు విద్యార్థి విద్యార్థులతో ర్యాలీని నెక్కొండ పుర వీధుల్లో నిర్వహించి అనంతరం 200 మందితో అంబేద్కర్ సెంటర్ కూడలిలో మానహారం నిర్వహించాలని ముందస్తు సమాచారం పోలీస్ శాఖ వారికి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ మోహన్, యాకమ్మ, సాయిరెడ్డిపల్లి, మాజీ ఎంపిటిసి బందారుపల్లి శ్రీనివాస్, వెంకన్న, పోలీస్ శాఖ నుండి గౌతమ్, శ్రీలత, తిరుపతి, చైతన్య, కుమార్, విజేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన మహాసభకు తరలి రావాలి

**-ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు**

**చెన్నారావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త**



ఈనెల 20న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరుగు టియుసిఐలోకి,ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు.ఈ మేరకు చెన్నారావుపేటలో శుక్రవారం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐలో,ఐఎఫ్టియుని విలీనం చేసి కార్మికుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రమవుతున్నాయన్నారు.దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేసి కార్మిక హక్కులను కాపాడుకోవాలనే లక్ష్యంతో టియుసిఐలోకి ఐఎఫ్టియు విలీనం అని అన్నారు.ఈ విలీన సభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంఒ ఐఎఫ్టియు డివిజన్ కమిటీ నాయకులు బానోతు జవహర్ లాల్, మోతె వీరారెడ్డి, వల్ల ఉప్పలయ్య, మదాసీ శ్రీను, గుపతి భిక్షపతి, ఉప్పుల రాజు,యండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్‌కు సన్మానం

**భీమదేవరపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :**



హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకటాద్రిని ఆలయ ఈవో కిషన్ రావు సన్మానించారు. శుక్రవారం రోజున తెలంగాణలో ప్రసిద్దిగాంచిన వీరభద్ర దేవస్థానం ఆయల కిషన్‌రావు ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ పూర్ణ కుంభంతో ఆలయ ప్రదక్షిణ వచ్చేసి అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అడిషనల్ కలెక్టర్‌ను ఆలయ ఈవోతో పాటు అర్చకులు సన్మానించారు. ఈకార్యక్రమంలో అర్చకులు ప్రజా ప్రతినిదులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ఆర్ నిధుల నుండి నూతన రోడ్లకు 25 కోట్ల నిధులు మంజూరు

### -తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మంథని, కమాన్‌పూర్, కాటారం మండలాల గ్రామస్తులు నూతన రోడ్లకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. మంథని నియోజకవర్గంలోని, పిడబ్లూడి రోడ్ టు ఎల్ మడుగు వయ ఖానాపూర్, కమాన్‌పూర్ టు పెంచికల్ పేట, రాజాపూర్ టు మంగపేట (కమాన్‌పూర్), దామెరకుంట టు మానేరు (అరేంద), ఒడిపిలవంచ టు గూడూరు, గుంద్రాత్‌పల్లి టు ఉల్లపల్లి పోచమ్మ టెంపుల్, పిడబ్లూడి టు ధన్వాడ వయ బూడిదిపల్లి (సిఆర్ఆర్) కింద 25 కోట్ల నిధులు మంజూరు పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని ఖానాపూర్ గ్రామం వద్ద పిడబ్లూడి రోడ్ నుండి ఎల్ మడుగు వరకు వయా ఖానాపూర్ 5 కిలోమీటర్ల రోడ్డు వెడల్పు కొరకు 7 కోట్ల నిధులు కమాన్‌పూర్ మండలంలోని కమాన్‌పూర్ నుండి పెంచికల్‌పేట వరకు రోడ్డు వెడల్పు మూడు కిలోమీటర్లకు 4 కోట్ల నిధులు, రాజాపూర్ బ్రిడ్జి అండ్ రోడ్డు కోసం రాజాపూర్ నుండి మంగపేట (కమాన్‌పూర్) వరకు 3 కోట్ల ఐదు లక్షలు నిధులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం లోని ఒడిపిలవంచ గ్రామంలో ఒడిపిలవంచ నుండి గూడూరు వరకు రోడ్డు కొరకు 2.5 కిలోమీటర్లకు 3 కోట్ల నిధులు గుంద్రాత్‌పల్లి గ్రామం నుండి గుంద్రాత్ పల్లి నుండి ఉల్లపల్లి పోచమ్మ టెంపుల్ 2 కిలోమీటర్లు 2 కోట్ల నిధులు, పిడబ్లూడి రోడ్డు టూ3 దామరకుంట నుండి మానేరు(అరేంద) వరకు 2 కిలోమీటర్లు 2 కోట్ల నిధులు, పిడబ్లూడి రోడ్డు నుండి ధన్వాడ గ్రామం వయా బూడిదిపల్లి వరకు 3.7 కిలోమీటర్ల రోడ్డు 3 కోట్ల 95 లక్షలు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరగా తెలంగాణ ఐటీ మరియు పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో ఈ రోజు సిఆర్ఆర్ నుండి మంథని నియోజవర్గానికి 25 కోట్ల రూపాయల నిధులు పై రోడ్డుకు మంజూరు కావడం జరిగింది, మంథని, కమాన్‌పూర్, కాటారం మండలాలకు రోడ్లకు నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారిని మంథని, కమాన్‌పూర్, కాటారం మండల మరియు ఖానాపూర్, పెంచికల్ పేట, కమాన్పూర్, రాజాపూర్, దామెరకుంట, గుంద్రాత్‌పల్లి, ఒడిపిలవంచ, గూడూరు, ధన్వాడ ఇతర గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.






కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## ఎల్ఆర్ఎస్ సర్వే పనులను పర్యవేక్షించిన డిఎల్‌పిఓ

కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో కొనసాగుతున్న ఎల్ఆర్ఎస్ సర్వే పనులను శుక్రవారం డివిజనల్ పంచాయతీ అధికారి వీరభద్రయ్య పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. సర్వే పనుల్లో సిబ్బంది ఏవిధంగా ముందుకు సాగాలో తదితర విషయాలపై సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో వారి వెంట మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, ఇరిగేషన్ ఏఈ రాజేశం, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్ షఫీఆర్ ఖాన్, నాగరాజు, రాజశేఖర్, సురేష్, నవ్యశ్రీ, జ్యోష్న, లక్ష్మీ, గంగాధర్, కుమారస్వామి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీ దేవేందర్‌రెడ్డికి అతి ఉత్కృష్ట సేవ పథకం

ప్రభాతవార్త- సుబేదారి:



ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు పోలీసు శాఖలో ఇచ్చే అతి ఉత్కృష్ట సేవా పథకం హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డికి లభించింది. కరీంనగర్ జిల్లాకు చెందిన ఈయన 1996లో ఆర్. ఎస్ఐగా ఉద్యోగంలో చేరారు. త్వరలో సివిల్ ఎస్ఐగా కన్వర్షన్ అయ్యారు. పోలీస్ శాఖలో పలు పథకాలు అందుకున్న దేవేందర్‌రెడ్డి తాజాగా అతి ఉత్కృష్ట అవార్డుకు ఎంపిక కావడంతో పలువురు పోలీస్ అధికారులు అభినందించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

శాయంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త



శాయంపేట మండల కేంద్రంలోని సీనియర్ జర్నలిస్టు గన్ను సంతోష్‌కుమార్ మాతృమూర్తి గన్ను ధనలక్ష్మి పరమపదించగా శుక్రవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మండలంలోని సాధనపల్లి, పత్తిపాక గ్రామాల జంగా సాంబలక్ష్మి, దామెర మల్లయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం శాయంపేట మాజీ సర్పంచ్ వలపదాసు చంద్రమౌళి, గుండె సంబంధిత ఆపరేషన్ కాగా విషయం తెలుసుకున్న గండ్ర వారి ఇంటికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మెతుకు తిరుపతిరెడ్డి, మారెపల్లి నందం, మైలారం మాజీ ఎంపిటిసి విజయ్‌కుమార్, అరికిల్ల ప్రసాద్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పసుల ప్రవీణ్‌కుమార్, కూతాటి రమేష్, కరన్‌బాబు, సుమన్ పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన రైతు నాయకులు

పరకాల,ప్రభాతవార్త:



పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన చందుపట్ల రాజిరెడ్డికి రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్‌రావు, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని ఆదేవిధంగా మార్కెట్ అభివృద్ధి పరచడంలో పాలకవర్గం ముందు ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. వీరితో పాటు ఏఐటియుసి కార్మిక యూనియన్ అధ్యక్షుడు లంకదాసరి అశోక్, రైతు రక్షణ సమితి నడికూడ మండల అధ్యక్షుడు వాంకె రాజు కార్మికులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏజెంట్ల దర్నా

పరకాల,ప్రభాతవార్త:

కొత్త పాలసీలపై ఏజెంట్ల కమిషన్‌లో కోత విధించడాన్ని నిరసిస్తూ ఆల్ ఇండియా ఎల్ఐసి ఏజెంట్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుతో నిరసన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం స్థానిక ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద ఏజెంట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి బ్రాంచ్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేములపల్లి కుమారస్వామి మాట్లాడుతూ ఏజెంట్ల కమిషన్‌పై కోత విధించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రజనీకాంత్ కోశాధికారి రవిందర్, నాయకులు లింగారావు ,రాజన్న, కుమారస్వామి, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం పరిశీలన

భీమదేవరపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :



కొత్తకొండలోని అంగన్వాడి కేంద్రంను అడిషన్ కలెక్టర్ వెంకటాద్రి పరిశీలించారు. శుక్రవారం రోజున కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోని అంగన్వాడి కేంద్రంలో కార్యకర్తల నిర్వహణ పిల్లల ఆరోగ్య పరిస్థితిని అందించే పోషకాలపై కాకుండా నిర్వహణ పిల్లల ఆరోగ్య పరిస్థితిని అందించే పోషకాలపై కాకుండా నిర్వహించే రికార్డులను పరిశీలించి రికార్డుల నిర్వహణ సరిగా లేదని అడిషన్ కలెక్టర్ ఆగ్రహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ భవనంలో విద్యుత్‌తో పాటు సౌకర్యాలను పిల్లల కనిపించే పోషక పదార్థాలపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తానని త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తానే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ అధికారులు ఎంపీడీవో వీరేశం డిటి సురేష్ నాయక్ ముల్కనూర్ కొత్తకొండ ఉప కేంద్ర పిహెచ్సి డాక్టర్స్ తో పాటు ఏఎన్ఎంలు అంగన్వాడి కార్యదకర్తలు సిబ్బంది పిల్లలు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణానికి రూ. 25 కోట్ల నిధుల మంజూరు...!

### -మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలోని రహదారుల నిర్మాణానికి గ్రామీణ రహదారుల అభివృద్ధి పథకం కింద రూ. 25 కోట్లు మంజూరైనట్లు ఆర్థిక శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం-బూడిదపల్లి, గుంద్రాత్‌పల్లి-ఉల్లపల్లి, ఒడిపిలవంచ -గూడూరు, దామెరకుంట- ఆరెంద, రాజాపూర్-మంగపేట, కమాన్‌పూర్ -పెంచికలపేట, ఖానాపూర్, ఎల్ మడుగు మధ్యలో ఉన్న రోడ్లకు



త్వరలో మహర్దశ రానుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## రాత్రి వేళల్లో ఇసుక మధ్యానం మొరాం దందా

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రం నుండి కాకుండా ఇతర గ్రామాల నుండి ఇసుక మొరం జోరుగా సాగుతుంది. ఎల్కతుర్తి శివారు ప్రాంతమైన హాసన్ పర్తి మండల పరిధి నుండి మండల కంఏద్రానికి మొరం ఇసుక రవాణా జోరుగా సాగుతున్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. రాత్రి ఇసుకుల మధ్యానం మొరం దందా చేస్తూ ట్రాక్టర్‌తో వేగంగా వస్తూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్న క్రమములో బాట సారులకు ప్రయాణికులకు ఇబ్బంది కలిగించడమే కాకుండా పర్యవసానంకు నాశనం కలిగిస్తూ ప్రభుత్వానికి నష్టం వాటిల్లోమున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సంబంధిత అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని మీడియా ద్వారా ప్రజలు వివరించారు.

# ప్రతి గింజ ప్రభుత్వమే కొంటుంది

**ప్రైవేటు మిల్లర్లకు ధాన్యం బోనస్ వర్తించదు**

**కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలోకే జమ**

**నాణ్యమైన ధాన్యానికి తరుగు విధానం వర్తించదు : అడిషనల్ కలెక్టర్ వెంకటాద్రి**

*భీమదేవరపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వ కొనుగోలు చేస్తుంది అని అడిషనల్ కలెక్టర్ వెంకటాద్రి అన్నారు. శుక్రవారం రోజున కొత్తకొండ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 150 కొనుగోలు కేంద్రాలని ప్రారంభిస్తామని అన్నారు. రైతులు కొనుగోలు



కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని తరుగు విధానం వర్తించదని అన్నారు. ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కాకుండా ప్రైవేట్ మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మితే ప్రభుత్వమిచ్చే బోనస్ వర్తించదని పేర్కొన్నారు. రైతులు ఎఫ్సీఐ నియమాల ప్రకారం మరీ దొడ్డు 33 సన్న రకాలను కొనుగోలు చేస్తుందని రైతులకు సూచించారు. వరి కొనుగోలు కేంద్రాలు ఐకెపి అధికారులకు నిర్వహణకు రెండు రోజులు శిక్షణ జరిగిందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రంలో అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని రైతులకు ఇబ్బందులు కలవకుండా సన్న రకాలను దొడ్డు రకాలను వేరు వేరుగా కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాల్లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాల్లోకి జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగ పద్మజ, డిపిఎం ప్రకాష్, మార్కెటింగ్ అధికారి శ్రీనివాసరావు, ఏబీఎన్ దేవానంద్, ఏవో ఎల్ పద్మ, ఏఈఓ సుమలత, పంచాయతీ సెక్రెటరీ వేణుగోపాల్ రెడ్డి, సీసీలు వీవోలు కమిటీ సభ్యులు మండల ప్రతినిధులు అయినా చిట్టంపల్లి ఐలయ్య, పిడిశెట్టి కనకయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవి, సిద్ధమల్ల కృష్ణ, కంకల సమ్మయ్య, పూదరి రవి, సింగం సమ్మయ్య, భాస్కర్ రెడ్డి, వెంకటేష, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## 25న పిడిఎస్‌యు 50 వసంతాల పోరాట స్ఫూర్తి సభ

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



హనుమకొండ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో పిడిఎస్‌యు 50 వసంతాల పోరాట స్ఫూర్తి సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణకి ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం, ప్రైవేటు జూనియర్ కళాశాలల అసోసియేషన్, డిగ్రీ కళాశాల అసోసియేషన్ బాధ్యులు మాదాల సతీష్‌నారాయణ, జూనియర్ కళాశాల సత్యనారాయణరెడ్డి, ఫైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్, కనిష్క డిగ్రీ కళాశాల వెంకట్, ఎస్ఆర్ఆ జూనియం కళాశాల రాజు, ఎస్ఎస్ కాన్సెప్ట్ స్కూల్ చైర్మన్ రమేష్ అలాగే పిడిఎస్‌యు పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు సున్నప్పారావు, పిడిఎస్‌యు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగిళి వెంకటరెడ్డిలు పిడిఎస్‌యు 50 వసంతాల పోరాట స్ఫూర్తి సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిడిఎస్‌యు విద్యార్థి సంఘం విద్యార్థి సమస్యల పట్ల శాస్త్రీయ విద్య సాధన లక్ష్యంగా సమాజంలో జరుగుతున్న అన్యాయయాలకు వ్యతిరేకంగా క్రియాశీలకంగా ముందుండి పోరాడింది. అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘం పాత్ర మరువులేనిదన్నారు. విద్యార్థి సంఘాలు ఎప్పుడు విద్యార్థుల పక్షాన పోరాడుతూయన్నారు. విద్యార్థులను చైతన్యం చేయడంలో విద్యార్థి సంఘాల పాత్ర క్రియాశీలకంగా ఉంటుందన్నారు. విద్యార్థులు విద్యార్థి సంఘాల్లో చేరడం వల్ల చదువుతో పాటు సమాజంలో జరిగే మంచి చెడులపై అవగాహన ఉంటుందన్నారు. అలాగే ఎప్పుడు విద్యార్థుల పక్షాన ఉండే పిడిఎస్‌యు 50 వసంతాలు పూర్తి చేస్తున్నందున అక్టోబర్ 25న జరిగే ఆర్ట్స్ కాలేజ్ ఆడిటోరియం గ్రౌండ్‌లో జరిగే పిడిఎస్‌యు 50 వసంతాల పోరాట స్ఫూర్తి సభ విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు హన్మకొండజిల్లా అధ్యక్షులు బి.వంశీకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్‌నాయక్, భరత్, విశ్వ, ఆదిత్య, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## పార ఒలంపిక్స్ కాంస్య పథకం విజేత దీప్తి జీవంజికి ఘనంగా సన్మానం

*పర్వతగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవంజి ఇటీవల జరిగిన పార ఒలంపిక్స్‌లో కాంస్య పథకం విజేతగా విజయం సాధించడంతో ఘనంగా సన్మానం శుక్రవారం మండలానికి చెందిన వివిధ పార్టీ నాయకులు దీప్తి నివాసంలో ఆమెకు శాలువతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియపరిచారు.రాబోయే రోజులలో కూడా ప్రపంచ స్థాయిలో విజేతలుగా నిలవాలని ఆశభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మాజీ జంగిలి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్, బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొట్ల భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు చిన్నపెల్లి దేవేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

*పర్వతగిరి, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో శుక్రవారం ఉదయం బాల్లె కుమారస్వామి(39)తన పొలానికి నీరు పారేయడం కొరకు బోర్ మోటారు ఆన్ చేస్తుండగా వైర్ కింద పడటంతో షాక్కుగురై మృతి చెందాడు.మృతునికి భార్య ఇద్దరు పిల్లలు కలరు.

## మాజీ డిప్యూటి మేయర్ ఎంబడి రవీందర్ మృతిపై ఎమ్మెల్యే సంతాపం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

వరంగల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఎంబడి రవీందర్ అకాల మరణం పట్ల వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌నాగరాజు**

*ప్రభాతవార్త- సుబేదారి:*

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం చేపడుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని కడిపికొండలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన దేశంలోని ఏకైక ప్రభుత్వం మనదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాలు, రైతుల పక్షపాతి ప్రభుత్వం అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క రైతు కూడా ధాన్యం విషయంలో మోసపోకుండా ఉండేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. రైతులు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చునని అన్నారు. రైతులకు ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్‌తో కలిసి తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ.500లను బోనస్ ఇవ్వడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ విషయాన్ని



రైతులందరు గుర్తుంచుకోవాలన్నారు. సన్నరకం ధాన్యాన్ని ఎన్ని క్వింటాలు పడిస్తే అన్ని క్వింటాలును కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రోడ్డు సన్నరకం ధాన్యాలను కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు దొడ్డు, సన్నరకం ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రూ.25వేల కోట్ల నిధులను ప్రభుత్వం సమకూర్చిందని, రైతులు ధాన్యం అమ్మిన కొద్ది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఇందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తిమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు సన్న బియ్యం అందుబాటులో ఉంటుందన్నారు. 9 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.18వేల కోట్ల రుణమాఫీ చేసి ఇంకా మూడు నాలుగు నెలల్లో మరో రూ.12 కోట్లను అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. 43లక్షల మంది రైతులకు రూ.30వేల కోట్ల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందన్నారు.పంటల సాగుకు నాణ్యమైన కరెంటును ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వీలైతే హాస్టల్‌ను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యలను వీలైతే సొంత డబ్బులను ఖర్చు పెడుతున్నట్లు తెలిపారు. స్పోర్ట్స్ విలేజ్ ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు ఆటలవైపు దృష్టి సారిస్తారని అన్నారు.

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ...**

హనుమకొండ జిల్లాలోని ప్రతి మండలంలో శుక్రవారం ఒక ధాన్యం కొనుగోలు కేంద్రం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. వరికోతలకు హార్వెస్టర్ యంత్రాల కొరత లేకుండా ఉండేందుకు వాటి యజమానులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. వరి కోతలకు హార్వెస్టర్ల వినియోగంతో ఎలాంటి తరుగు లేకుండా వస్తుందని అన్నారు రైతులతో కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వేరువేరుగా సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖ నుండి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి తెలుపు, నీలిరంగు టోకెన్లను ఇవ్వాలని ఏఈవోలను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి ఐతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, అనిత, రంజిత్, దర్గా, కాజీపేట పిఎసిఎస్ చైర్మన్ వనం రెడ్డి, డిసివో నీరజ, జిల్లా పౌరసరఫరాల అధికారి ఉమారాణి, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్

**జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన అడిషనల్ కలెక్టర్**

**ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌ను సన్మానించిన డీఎం**

**రైతులు, జిల్లాలోని రైస్ మిల్లర్స్ సంక్షేమానికి కృషి చేస్తా**

**జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్**

**ములుగు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** ఇటీవల నూతనంగా ఎన్నికైనా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీని మరియు డిస్ట్రిక్ట్ మేనేజర్ రాంపతిలను, డిఎస్ఓ సయ్యద్ ఫసల్ హుస్సేన్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ కమిటీ అధ్యక్షునికి, కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. సివిల్ సప్లై డిఎం నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌ను ములుగు సివిల్ సప్లై డీఎం రాంపతి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ములుగు జిల్లాలోని రైతాంగం, జిల్లా రైస్ మిల్లర్స్ సంక్షేమానికి పాటుపడుతానని తెలిపారు. గతంలో మిల్లర్లు పడ్డ బాధలను తీరుస్తానని, అందరిని సమానంగా చూసుకుంటూ, బేధాభిప్రాయాలు



లేకుండా చూసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు, రైస్ మిల్లర్స్‌కు తన వంతుగా చేయూతనందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదర్ రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, మరియు ఆర్గనైజర్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి దేగల భద్రయ్య మరియు బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్, అనిల్ కుమార్‌లు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకోవాలి



**ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేది శ్రీపాల్ రెడ్డి**

**పీఆర్టీయు టిఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు వేం యాకుబ్ రెడ్డి**

**వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** టీచర్ ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరుతూ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని మండల శాఖ అధ్యక్షులు అడిచర్ల రాజయ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం జవహర్ నగర్ లో ప్రచారం నిర్వహించి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ఫామ్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీఆర్టీయుటిఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రానున్న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో సంఘాలకు అతీతంగా పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. మోడల్ స్కూల్, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయు టిఎస్ కట్టుబడి ఉందని మరిన్ని సౌకర్యాలు ఉపాధ్యాయులకు కలగాలంటే నల్గొండ, వరంగల్, ఖమ్మం పీఆర్టీయుటీఎస్ అధికారిక అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి ని ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరెందర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల కిషోర్ బాబు, టీజీఎంఎస్ ప్రిన్సిపాల్ క్రిష్ణ, మోడల్ స్కూల్ మరియు కేజీబీవీ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా భారతీయ జనతా పార్టీ

**నరేంద్రమోడీకి అన్ని వర్గాల ప్రజల మద్దతు**

**బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్**

**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**



**ములుగు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సేకరణ లో భాగంగా క్రియాశీల సభ్యత్వ ప్రముఖ్ భూక్య జవహర్ లాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం హాజరై గ్రామంలో ఇంటింటా తిరిగి భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు చేయనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి దేశంలోని అన్ని వర్గాల ప్రజల మద్దతు ఉందని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ దేశంలోనే ఎక్కువ సభ్యత్వం కలిగిన పార్టీ అని, ప్రతి ఒక్కరు పార్టీకి మద్దతుగా నిలువాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు జినుకల కృష్ణాకర్ రావు, జిల్లా నాయకులు నగరపు రమేష్, పత్తి నాగేశ్వర్ రావు, భూక్య సుధీర్, ప్రభు, శరత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికే కళాఉత్సవ్

**ములుగు ఎంఈఓ సామల శ్రీనివాస్**

**ములుగు, అక్టోబర్ 18, ప్రభాతవార్త :** విద్యార్థినీ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభాపాటవాలను వెలికి తీయడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం కళాుత్సవ్ పేరుతో కళా పోటీలను నిర్వహిస్తున్నామని ములుగు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ తెలిపారు. ములుగు మండల



స్థాయిలో శుక్రవారం నిర్వహించిన కళా ఉత్సవ్ 2024 పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 6 రకాల పోటీలలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చూపించారని, ఎంపికైన వారు జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చూపించి ములుగు జిల్లా పేరు నిలబెట్టాలని పాల్గొన్న వారికి తెలియజేశారు. పాటలు, నృత్యాలు, చిత్రలేఖనం, కథలు చెప్పడం మొదలగు అంశాలలో విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారు రేపు అనగా 19 వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించే కళా ఉత్సవ్ పోటీలలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ ఈ. సూర్యనారాయణ, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కె. మల్లారెడ్డి, ఎంఎన్ఓ వి. తిరుపతి న్యాయనిర్ణేతలుగా ఎమ్డీ. హమీద్, ప్రమీల, లవనిక, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# నేడు వెంకటాపూర్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

*వెంకటాపూర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు తెలియ జేయునది ఏమనగా ఈ నెల 19వ తేదీన శనివారం ఉదయం 8.30 గంటల నుంచి 11 గంటల వరకు 33 / 11 కెవి వెంకటాపూర్ ఉప కేంద్రం మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని వెంకటాపూర్ మండల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ పెరుమాండ్ల రమేష్, సబ్ ఇంజనీర్ సాంబరాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ రమేష్ తెలిపారు.

# నేడు పసరలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

*గోవిందరావుపేట, ప్రభాతవార్త :*

పసర స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు మండల ఏఈ దేవ్‌సింగ్, పసర లైన్ ఇన్స్‌ఫెక్టర్ దండు రామచంద్రయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పసర సబ్ స్టేషన్‌లోపసర టౌన్, కోట గడ్డ ఫీడర్,మొద్దులగూడెం, ప్రాజెక్టు నగర ఫీడర్‌లను బంద్‌చేసి, విద్యుత్ లైన్‌ల మరమ్మత్తు పనులు చేయనుండటంతో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఏజెన్సీలో పీసా గ్రామసభలకే అత్యున్నత అధికారం.. పూనెం సాయి

**గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు మెమోరాండం**



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాతవార్త** :ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా ప్రభుత్వాలు నిర్ణయాలు చెయ్యాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పిసా గ్రామసభ తీర్మానంతో జరపాలని జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వెంకటాపురం మండల తాసిల్దార్ లక్ష్మి రాజయ్యకి గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. పిసా గ్రామ సభల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించాలని మెమోరాండంలో పేర్కొన్నారు. అనంతరం పూనెం సాయి తాహసిల్దార్‌కి వివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ సరైనది కాదన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ (342) ప్రకారంగా 1/70 చట్టాన్ని అనుసరించి ఏజెన్సీ ప్రాంతంలో పూర్తి హక్కులు పీసా గ్రామ సభలకే ఉన్నాయన్నారు. అధికార యంత్రాంగం కూడా ఏ మాత్రం ఏజెన్సీ ప్రాంత చట్టాలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పనిచేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్కు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో 33 జీవో వర్తించదని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మొదటి ప్రాధాన్యత ఆదివాసి కుటుంబాలకి ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల పేరుతో పూర్తిగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేసిందని, ఒక్క ఆదివాసి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వలేదని ఆయన తెలిపారు. అదే తప్పు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని వ్యాఖ్యానించారు. ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేసే దిశగా పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ఓటమి తప్పదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి వెంకటకృష్ణ కార్యనిర్వాహక అధ్యక్షులు పూనెం ప్రతాప్ పాల్గొన్నారు.

# మీడియా ముసుగులో అక్రమ దందా

**మూగ జీవాలను తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులు అరెస్టు**
**కారు, డీసీఎం వాహనం సీజ్**
**అక్రమాలకు పాల్పడితే ఎంతాటివారైనా ఉపేక్షించేది లేదు**
**ఎస్ఐ తాజుద్దీన్**





**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** మీడియా చాటున ఎలాంటి అనుమతులు లేకుండా డీసీఎం వాహనంలో 22 మూగ జీవాలను తరలిస్తున్నటు వంటి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని డిసిఎం వాహనంతోపాటు డిసిఎం వాహనానికి ఎస్కార్ట్‌గా ఉన్న కారును కూడా సీజ్ చేసినట్లు ఏటూర్‌నాగారం ఎస్ఐ తాజుద్దీన్ శుక్రవారం పత్రికలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్ధీన్ మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారు జామున వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో డిసిఎం వాహనం అతివేగంగా రావడం, దాని వెనుకాల ఎస్కార్ట్ వాహనంగా కారు అతివేగంగా రావడం గమనించి తనిఖీ చేయగా అక్రమంగా మూగ జీవాలను తరలించడం గమనించామని తెలిపారు. ఈ అక్రమ రవాణాను మీడియా ముసుగులో కొనసాగిస్తున్నారని ఇందుకు ప్రధాన వ్యక్తి రిపోర్టర్ కన్నబోయిన శ్రీను తండ్రి కొమరయ్య వయస్సు :35 సం॥ అనే వ్యక్తి సెల్ షాపు నిర్వహణ చేస్తూ గత కొంత కాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాలను తరలిస్తూ అక్రమ రవాణా చేస్తున్నాడని తెపారు. రెండవ వ్యక్తి ఆత్మూరి రవీందర్ తండ్రి చిన్ని వయస్సు29, మంగపేట మండలం, కమలాపురం, జైస్లావత్ కుమార్ తండ్రి వంస్రమ్ వయస్సు 24, ఏటూర్‌నాగారం మండలం, దొడ్ల కొత్తూరు గ్రామం, నాల్గవ వ్యక్తి కొడాలి కృష్ణ తండ్రి సారయ్య వయస్సు 34, ములుగు, జంగాలపల్లి గ్రామం వ్యక్తి, 5. ఉచిత శ్రీను తండ్రి కొమరయ్య వయస్సు 22 సంవత్సరాలు అనే వ్యక్తులు అక్రమ మూగజీవాలు తరలింపులో నింధితులు. వీరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. డిసిఎం టిఎస్ 12 విటి 4046, ఎస్కార్ట్ వాహనంగా ఉన్న కారు ఏపి 16 సిఎ 3656 నెంబర్ గల వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇక నుండి ములుగు జిల్లా ఎస్పి శబరీష్ ఆదేశాల మేరకు ఏటూర్‌నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి మూగ జీవాలు, అక్రమ ఇసుక రవాణా, ఆసాంఘీక కార్యకలాపాలపై నిత్యం నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని న్యిత్యం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. రాత్రి పూట గ్రామాల్లో సంచరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎలాంటి వ్యక్తులైనా ఉ పేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

# పత్తాలేని... పంతులమ్మ..?

**నెలల తరబడి నుండి విధుల్లో లేని ఎస్జీటీ అధ్యాపకురాలు..?**
**కాంప్లెక్స్ హెచ్.ఎం మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం...?**
**జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినా విచారణ ఎందుకు లేదు..?**
**ఏ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారో తెలియని పరిస్థితి..?**
**నెలల తరబడి జీతం మంజూరు అయ్యినట్టు గుసగుసలు**

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త** :కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఓ ఉపాధ్యాయురాలు విధుల్లో చేరినప్పటి నుండి విధులకు హాజరవ్వకుండా ఆమెకు లక్షల్లో జీతాలు మంజూరు అవుతున్నాయని పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఆ అధ్యాపకురాలు పాఠశాలకు రావడం లేదని ముప్పనపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు మండల విద్యాశాఖ అధికారికి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి చర్యలు లేవని ప్రధానమైన ఆరోపణ మండల విద్యాశాఖలో చక్కర్లు కొడుతుంది. అలాగే ముప్పనపల్లి ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు విధులకు హాజరవ్వని అధ్యాపకురాలుపై విచారణ జరిపించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కూడా చర్యలు చేపట్టలేదని మండల జిల్లా విద్యాశాఖలో ప్రధానమైన ఆరోపణ వినబడుతుంది. అదేవిధంగా ఆ అధ్యాపకురాలు ఇప్పటివరకు ఎక్కడ నిధులు నిర్వహిస్తున్నారో, విధులకు హాజరవ్వకుండా నెలలతరబడి జీతాలు ఎలా మంజూరు అవుతున్నాయో అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ వ్యవహారం వెనకాల ఎంతమంది మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు హస్తాలు ఉన్నాయో తెలియాల్సి ఉంది.

**పి. అనంతరం, ముప్పనపల్లి ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు :**

ఎంపీపీ ఎస్ ముప్పనపల్లి పాఠశాలలో కృష్ణకుమారి అనే అధ్యాపకురాలు నాలుగు నెలల నుండి విధులకు హాజరవ్వడం లేదు. ఆ అధ్యాపకురాలు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారో జీవితాలు ఎలా క్లైమ్ అవుతున్నాయో అనే అంశం నాకు తెలియాదు పూర్తి వివరాలు ఎంఈఓకు తెలుస్తాయి.

# కాటాపురం పశువుల ఆస్పత్రికి మోక్షమెప్పుడో....?

**20 ఏళ్లుగా పట్టించుకన్న నాధులే లేరు**
**వ్యాధులు ప్రబలితే సహాయక వైద్యులు రాజు, గోపాలమిత్రలే పెద్ద దిక్కు**
**ఆస్పత్రి భవనం శిథిలావసన్థకు చేరి కూలుతుంది**
**మండల సభ దృష్టికి సైతం ఎన్నో పఫాళుగా ఈ విషయం వెల్లడించాం**
**మండలంలోనే గ్రామం అతి పెద్దది .. ఆస్మత్రి లేదు**

***తాడ్వాయి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:***

మండలంలోని కాటాపురంలో పశువుల ఆస్ప త్రికి మోక్షం ఎప్పుడని పలు గ్రామాల ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. 20 ఏళ్ల కాలంగా ఆస్పత్రి భవనం ఉన్నపన్పటికీ దానికి మరమ్మతులు చేయకపోవడంతో గాలికి వదిలేశారు. పై కప్పు రేకులన్నీ పగిలిపోయాయి. వర్షపునీరంతా లోపలికి చేరి గదులన్నీ నాశమనమయ్యాయి. దీంతో ఆస్పత్రి భవనం వైపు చూసే వారే లేరు. కాటాపురం పరిధిలోని దామెరవాయి, పంబాపురం, నర్సాపురం, ఐలాపురం, గంగారం, రంగాపురం, భూపతిపురం గ్రామాల్లోని గిరిజనులకు ఒకక్కొ ఇంటికి 100 మేకలు, 50 పశువులు ఉంటాయి. భూపతిపురం గ్రామం చూస్తే చిన్న గ్రామం అయినప్పటికీ పశు సంపద ఎక్కువుగానే ఉంటుంది. ఇదే క్రమంలో గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని బంజర యల్లాపురంలో పశు సందప బాగా పెంచి పోశిస్తున్నారు. ఒకొక్క ఇంటికి ఆవుల దొడ్డి ఉంటుంది. ఊరు బయటనే పోడు భూముల్లో దొడ్డి కట్టి వదిలేస్తారు. ఈ విధంగా ఈ గ్రామంలో 2 వేల నుండి 2500 వరకు దుక్కిటెద్దులు, లేగ దూడలు, ఆవులు ఉంటాయి. ఈ విధంగా గిరిజన గ్రామాల్లో పశు సంపద అదికంగా ఉంటుంది. పశు సంపదకు వ్యాధులు ప్రబలితే పశువుల ఆస్పత్రి లేకపోవడంతో రైతులు విలవిలకొట్టుకుంటున్నారు. అంతే కాకుండా పశువుల ఆస్పత్రిలో డాక్టర్లు లేరు కాంపౌండర్ లేరు. సహాయక వైద్యుడు లేరు. ఈ ఆస్పత్రి విషయాన్నే మండల అభివృద్ధి అధికారులు గాలికి వదిలేశారు. ఇదిలా ఉండగా,, వర్షాకాలంలో ఏమైనా వ్యాధులు ప్రబలితే మండల కేంద్రానికి చెందిన సహాయ వైద్యులు రాజు, గోపాల మిత్ర అనే యువకుడు గ్రామాల్లోకి వెళ్లి పశువులకు వైద్యం చేసి వ్యాధుల భారి నుండి కాపాడుతారు. ప్రతి రోజు వీరిద్దరికి పశువైద్యం చేయడం నిత్య కృత్యంగా మారింది. 10 సంవత్సరాల కాలంగా గోపాల మిత్రా అనే యువకుడు పశువుల వైద్యం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందారు. మండల సభలో సైతం ఈ విషయం చర్చకు వచ్చింది. అప్పటి కో ఆప్షన్ మెంబర్ దిలావర్ ఖాన్ , ఎంపిటిసిలు ఈ విషయంపై అధికారులను నిలదీశారు. ఎంపిడివో కానీ, తహసీల్దార్ కానీ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

# ఆర్ట్స్‌కళాశాలలో అంతర్ కళాశాలల క్రీడాపోటీలకు ఏర్పాట్లు పూర్తి

***ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18 ప్రభాతవార్త :***

హన్మకొండ సుబేదారిలోని కేయూ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారంనుంచి సోమవారం వరకు నిర్వహించే కేయూ విశ్వవిద్యాలయం పరిధిలోని ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్‌జిల్లాల డిగ్రీ కళాశాలల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు అంతర్ కళాశాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని, ఈ పోటీలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.సుంకరి జ్యోతి తెలిపారు.

## ఏటూర్‌నాగారం వార్త

# రోడ్డు మరమ్మత్తు పనులు చేపడుతున్న ఏటూరునాగారం పోలీసులు

***ఏటూరునాగారం రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :***



మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ నుండి ఐటిడియే కార్యాలయం మూల మలుపుల వరకు జాతీయ ప్రధాన రహదారి అధ్వానంగా గుంతల మయంగా మారడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడంతో ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు శుక్రవారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో, అద్వానంగా గుంతల అమాయమైన రోడ్డు మరమ్మత్తు పనులు కంకరతో గుంతలు పూడ్చి వేసి ఏటూరునాగారం పోలీసులు మానవత్వం చాటుకున్నారు. రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా ఉంచడం కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికి చాలాసార్లు రోడ్లపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఇట్టి గుంతలను పూడ్చుడం జరిగింది. పోలీసు వారి సేవలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ ఉత్సవ్ మండల స్థాయి డాన్స్ పోటీలలో రామన్నగూడెం జెడ్పిహెచ్ఎస్‌కు మొదటి స్థానం

***ఏటూరునాగారం రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త :***



కళా ఉత్సవ్ మండల స్థాయి డాన్స్ పోటీలలో జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెంనకు చెందిన శ్రీ లావ్యా అండ్ టీం గ్రూపు పర్ఫామెన్స్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఏటూరునాగారం మండల స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. దీనికి డాన్స్ మాస్టర్ కోడి వెంకట్ మరియు ప్రధానోపాధ్యాయులు మల్లయ్య మండల విద్యాశాఖ అధికారి అభినందనలు తెలియజేస్తూ, జిల్లా స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని తెలియజేయడం జరిగింది. దీనికి ఎంపిక కావడం గర్వకారణమని తెలియజేయడం జరిగింది. దీనికి న్యాయ నిర్ణేతలుగా కోడి వెంకట్, రంజిత్ కుమార్ మరియు వీరభద్రం అభినందనలు తెలియజేశారు. దీనికి జిల్లా స్థాయిలో ఉన్నటువంటి కళాకారులు బాలాజీ రవి జడ్పీ హెచ్ ఎస్ ఏటూరునాగారం ప్రధానోపాధ్యాయులు వాసం సాంబశివరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ ఎయిర్ వింగ్ క్యాడేట్స్‌కు అభినందనలు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 18 ప్రభాతవార్త :**యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్‌కాడేట్స్ సాయిలక్ష్మణ్, శ్రీనివాసరావు, శివరాజ్, సాయిచరణ్, హారిక బెంగుళూరులో జరిగిన ఆల్ ఇండియా వాయు సైనిక్ శిబిరంకు హాజరైనందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.జ్యోతి అభినందించి భవిష్యత్‌లో భారతీయ వాయుసైనిక్ లో చేరి దేశంకోసం సేవచేయుటకు సిద్ధంగా ఉండాలని, దేశ సమగ్రతకు పాటుపడాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ అధికారి ఫ్లయింగ్ ఆఫీసర్ డా.బి.ప్రసాద్ పాల్గొన్నారు.

# యువతకు అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల ద్వారా శిక్షణ కార్యక్రమాలు

**-ఉపాధి కల్పన శాఖ**

**ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



అడ్వాన్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్డ్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరన రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు ఏటీసీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఉపాధి ఉన్న కోర్సులను అధ్యాయనం చేసి అడ్వాన్స్డ్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 31వ తేది వరకు అడ్మిషన్లుకు గడువు పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అధునాతన శిక్షణా కేంద్రాల్లో అడ్మిషన్ల ప్రక్రియ పర్యవేక్షణకు డిపిఓ, డిఆర్డిఓలను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. భూపాలపల్లిలో నిర్మిస్తున్న అధునిక శిక్షణా కేంద్రం నిర్మాణ బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నదని తెలిపారు. కాటారంలో కేటాయించిన భూమి అనువుగా లేదని, అందువల్ల, నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉన్నందున పనులు జరగడం లేదని ప్రత్యామ్నయ భూమి కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం డిసెంబర్ 31వ తేది వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశ్రామిక ప్రాంతమైన ఈ జిల్లాకు అధునాన శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. యువతకు వృత్తిపరమైన అవకాశాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బహుళ సంస్థల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధునాతన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కేంద్రాలు వృత్తి శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయని 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో నిర్వహించబడే శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాథమిక అవశ్యకతల నుంచి ప్రారంభించి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేయుటకు చివరి తేది ఈ నెల 31 వరకు పొడిగించినటుల తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యుసింగ్ అడ్వాన్స్డ్ టూల్స్, బేసిక్ డిసైనర్ అండ్ వర్చ్యువలన వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్డ్ సిఎన్సి మేషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ వంటి ఆరు అధునాతన కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 8985100563 నంబర్‌కు కాల్ చేసి కానీ సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జామన నాయక్ పాల్గొన్నారు.

## గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో టిజిఎస్‌పి చైర్మన్ మహేందర్‌రెడ్డి**

*మహబూబాబాద్,అక్టోబర్18,ప్రభాతవార్త:*



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-3 పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని టిజిఎస్‌పి చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గ్రూప్-3 పరీక్షకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. స్ట్రాంగ్‌రూంలు సిద్ధం చేయాలని, రూట్ మ్యాప్‌ల ప్రకారం సిబ్బందిని నియమించాలన్నారు. మూడు పేపర్‌లకు గాను నవంబ్ 17న ఉదయం, మధ్యాహ్నం, 18ఉదయం ఒక పేపర్‌లకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ జిల్లాలో 21పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో మహబూబాబాద్‌లో 13, తొర్రూరులో 8 ఉన్నాయని జిల్లా వ్యాప్తంగా 7704మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు పెర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్, రెవెన్యూ, ఆర్సివో సంబందిత శాఖల సిబ్బందితో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగిందని పరీక్షల నిర్వహణకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీవోలు అలివేలు, నర్సింహరావు, జెన్‌టియు ప్రిన్సిపల్ బలరాంనాయక్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాఖ అన్ని అంశాలలో పురోగతి సాధించాలి

**- ప్రభుత్వ ఆస్పత్రులలో మెరుగైన వైద్యం అందాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



వైద్యశాఖకు సంబంధించి అన్ని అంశాలలో వందశాతం పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యశాఖకు సంబంధించిన వివిధ అంశాల మీద అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని సబ్‌సెంటర్, పీహెచ్‌సీ, జిల్లా ఆస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. రోజుకు రెండుపీహెచ్‌సీల వైద్య అధికారులతో ఏఎన్‌ఎం, ఆశలతో ఓపీ, గర్బిణీ నమోదు తదితర అంశాలలో మెరుగైన సేవలు అందేలా సమీక్షించాలని డీఎంహెచ్‌ఓను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పీహెచ్‌సీ వైద్య అధికారులు సబ్‌సెంటర్ సిబ్బందితో రివ్యూ చేసుకోవాలన్నారు. వైద్యశాఖకు సంబంధించిన అన్ని అంశాలలో వందశాతం పురోగతి రావాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టిపెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. అంగన్వాడీ ప్రభుత్వ పాఠశాలలో ఒక సంవత్సరం నుంచి 15సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్‌బీఎస్‌కె టీం క్షుణ్ణంగా పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితులపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోనే సాధారణ ప్రసవాలు జరగాలని, ప్రైవేటు ఆస్పత్రిలో అధికసంఖ్యలో సీ సెక్షన్‌లు జరుగుతున్నాయని, దీనిమీద వైద్య శాక అధికారులు దృష్టిపెట్టాలన్నారు. ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్, సిబ్బందికి ప్రసూతి సేవలపై ఓరియంటేషన్ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. సబ్‌సెంటర్, పీహెచ్‌సీల వారీగా వైద్యసేవలు మెరుగుపడాలన్నారు. వచ్చేనెల 5వ తేదీ వరకు వందశాతం ఎన్‌సీడీ స్క్రీనింగ్‌సేవలు పూర్తి చేయాలన్నారు. ఆర్‌బీఎస్‌కె వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ అమలు చేయాలన్నారు. ప్రతీ పీహెచ్‌సీలో అన్నిరకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ డా.డి.రవీందర్‌గౌడ్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.ఆర్.సుధీర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.శ్రీధర్, డీఐఓ డా.స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

### ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి

# అండర్ 19 బాలబాలికల క్రీడా ఎంపికలు

*ప్రభాతవార్త- సుబేదారి:*

ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి నిర్వహించనున్న అండర్ 19 బాలబాలికల క్రీడా ఎంపికలు ఉమ్మడి వవరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు మొదటి విడుత పోటీలు ఈ నెల 25వ తేదిన అథ్లెటిక్స్, కబడ్డీ, వాలిబాల్, ఫుట్‌బాల్, బాల్‌బ్యాడ్మింటన్, నెట్‌బాల్, కరాటే, లాన్‌టెన్నిస్, బాస్కెట్‌బాల్, సాఫ్ట్‌బాల్, క్రికెట్, స్విమ్మింగ్, 26వ తేదిన ఖోఖో, టైక్వాండో, బాక్సింగ్, జూడో, చెస్, జిమ్నాస్టిక్స్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ, ఫెన్సింగ్ మొదలగు క్రీడలు, 26వ తేదిన నిర్వహించే జూడో క్రీడాంశము ఓ సిటీ స్టేడియం నందు నిర్వహించబడును. కళాశాల ప్రిన్సిపాల్ ఫిజికల్ డైరెక్టర్లు వ్యాయామ ఉపాధ్యాయులు ఒక్కో క్రీడాంశానికి సంబంధించి తమ తమ కళాశాల నుండి ఒక్కో క్రీడాంశంలో ప్రతిభ కలిగిన ఐదుగురు క్రీడాకారులను ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించే క్రీడా ఎంపికలకు పంపవలసినదిగా గుగులోతు అశోక్‌కుమార్, అండర్ 19 ఎస్.జి.ఎఫ్ఐ కార్యదర్శి, జిల్లా యువజన, క్రీడల అధికారి, హనుమకొండ తెలియజేశారు. జిల్లా స్థాయిలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు లేటెస్ట్ బోనఫైడ్ ఎస్ఎస్‌సి మెమో జిరాక్స్‌లపై తప్పనిసరిగా కాలేజ్ ప్రిన్సిపాల్ సంతకం చేయించుకొని 25వ తేదిన, 26వ తేది ఉదయం 8గంటలకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం నందు హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాల కొరకై శ్యాంప్రసాద్ 9849210746, ఆర్.రమేష్ 9963336559, ఓ.శంకర్ 8008469219, బి.విష్ణువర్ధన్ 7386469301 నెంబర్లకు సంప్రదించాలన్నారు.


# పల్లెల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు

**-అధిక ధరలకు విక్రయిస్తున్న వైనం**

**-ఆటోల ద్వారా గ్రామాలకు మద్యం సరఫరా**

*బయ్యారం,అక్టోబర్18,ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని వైన్‌షాపుల కుమ్మక్కుతో గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలిశాయి. ఉదయం లెచ్చింది మొదలు అర్ధరాత్రి ఏ సమయంలోనైనా పల్లెల్లో మద్యం ఎరులై పారుతుంది. కిరాణాషాపులు, చికెన్ షాపులను అడ్డగా మార్చుకొని జోరుగా బెల్టుషాపుల నిర్వహకులు మద్యాన్ని విక్రయిస్తున్నారు. వైన్‌షాపు యజమానులు ఒక్క క్వార్టర్‌కు రూ.20, ఫుల్‌బాటిల్‌కు రూ.120 అధిక ధరలకు బెల్టుషాపులకు సరఫరా చేయడంతో వారు గ్రామాల్లో క్వార్టర్‌కు మరో 20 కలుపుకొని రూ.40అధనంగా వసూలు చేస్తూ సామాన్యుల జెబుకు చిల్లుపడేస్తున్నారు. పల్లె ప్రజలు ఉదయం నుండి సాయంత్రం వరకు కాయకష్టం చేసి వచ్చిన కూలీ డబ్బులను సాయంత్రం



బెల్టుషాపుల్లో పెడుతున్నారని కుటుంబ సభ్యులు, మహిళలు ఆరోపిస్తున్నారు. బెల్టుషాపుల్లో మద్యం విచ్చలవిడిగా దొరుకడంతో మద్యం మత్తులో మునిగి కుటుంబాల మద్య తగాదాలకు దారితీస్తుందని కొన్ని సమయాల్లో హత్యలు కూడా జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. అందరికి అందుబాటులో మద్యం ఉండడంతో యువత కూడా మద్యానికి బానిసై తమ నిండు జీవితాన్ని మద్యలోనే చిదిమేసుకుంటున్నారు.

**-మద్యానికి అధిక ధరలతో గుడుంబా వైపు మందుబాబుల చూపు..**

గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వహకులు ఒక్కో క్వార్టర్‌కు రూ.40అధనంగా వసూలు చేయడంతో సామాన్య కూలీలు అంత ధర పెట్టలేక తమకు అందుబాటు ధరలో ఉన్న గుడుంబా వైపు మొగ్గుచూపుతున్నారు. గుడుంబా సేవించడం వలన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మహిళలు ఆరోపిస్తున్నారు. యువత సైతం గుడుంబాకు బానిసవుతున్నారని తద్వారా వారికి పెళ్లిళ్లు కాకుండానే కాలం చేస్తున్నారు. ఇప్పటికైనా మా కుటుంబాలు ప్రశాంతంగా ఉండాలంటే పల్లెల్లో గుడుంబా, బెల్టుషాపులకు స్వస్థి పలికేలా సదరు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**-ఎక్సైజ్ సిఐ చిరంజీవి వివరణ:**

బయ్యారం మండలకేంద్రంలోని వైన్‌షాపులు అధిక ధరలకు బెల్టుషాపులకు విక్రయించే విషయం తమ దృష్టికి రాలేదని విచారణ చేపట్టి వైన్‌షాపు యజమానులపై చర్యలు తీసుకొని బెల్టుషాపులను, గుడుంబాను పూర్తిగా తొలగిస్తామని తెలిపారు.

# టియుడబ్ల్యుజె, ఐజెయు ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల దరఖాస్తు పత్రం ఆవిష్కరణ

## అధ్యక్షులు శ్రీరాం రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గా ప్రసాద్

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త

వరంగల్ జిల్లా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపునకుగాను ప్రొఫార్మను దరఖాస్తు పత్రాన్ని వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట టియుడబ్ల్యుజె, ఐజెయు నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐజెయు అధ్యక్షులు రామచందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం టియుడబ్ల్యుజె, ఐజెయు జిల్లా శాఖ పక్షాన మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి ఆదేశానుసారం వరంగల్‌లో వర్కింగ్ జర్నలిస్టుల నుంచి ఇండ్లస్థలాలకు సంబంధించి పూర్తి వివరాలు కోరుతూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కింద తెలిసిన ఫార్మాట్‌లో అప్లికేషన్ పూర్తి చేసి శుక్రవారం నుంచి 21వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్‌కు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్‌క్లబ్ ఇసి మెంబర్ విజయరాజ్, ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులు పూర్ణ వెంకన్న, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్ల ఆశోక్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు అడెపు సాగర్, ఐజెయు జిల్లా నాయకులు శ్రీధర్, బాలాజీ నాయక్, గజ్జ సురేష్, అజయ్, వెంకన్న, ఈథ శ్రీనాథ్, సతీష్ కుమార్, ఆమీర్, శంకర్, కృష్ణ, శ్రీనివాస్ బాబర్ శ్యామ్, పంచకం నర్సయ్య, రాజు, ముమెన్, గణేష్, వలిశెట్టి మురళీ, కృష్ణ ప్రసాద్, రమేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ డిప్యూటీ మేయర్‌కు ఘన నివాళులు

## సంతాపం వ్యక్తం చేసిన ప్రముఖులు

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ అకాల మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ



సందర్భంగా గ్రేటర్ వరంగల్ మాజీ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి, వరంగల్ పట్టణ సంఘం అధ్యక్షులు, మాజీ మేయర్ గుండా ప్రకాశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్‌తో పలువురు ప్రముఖులు ఎంబాడి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్యవైశ్య సంఘం, భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త టి.వీరన్న, సోల విజయ్, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నేరం

## ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు పి.వెంకన్న

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 18, (ప్రభాతవార్త





మానవ అక్రమ రవాణా హీనమైన నేరమని ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు, ఎహెచ్‌టియు వరంగల్ పోలీసు కమిషనరేట్ పి.వెంకన్న అన్నారు. వరంగల్ నగరంలోని కృష్ణాకాలనీలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 200 మంది విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాలికలు, మహిళలపై జరుగుతున్న మానవ అక్రమ రవాణా, అవయవాల అక్రమ రవాణా, సైబర్ క్రైమ్, లైంగిక వేధింపులు, చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్ అంశాలపై 1098, 100,1930 టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శరద్భృతి, సిడబ్ల్యుసి మెంబర్ మధుకుమార్, డిసిపిఓ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రవళిక, అధ్యాపకులు శ్రీనివాస్ శర్మ, హేమలత, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకాల మోత

నడికూడ,(ప్రభాతవార్త:

ప్రైవేటు స్కూళ్లల్లోకి వెళ్తున్న విద్యార్థులు పుస్తకాల బరువును మోయలేకపోతున్నారు. పుస్తకాల బ్యాగును మోసుకుంటూ నానా అవస్థలు పడుతూ విద్యార్థులు స్కూల్‌కి వెళ్తున్నారు. నడికూడ మండల గ్రామీణ ప్రాంతాల నుండి పరకాల పట్టణం, హన్మకొండలోని ప్రైవేటు స్కూళ్లకు వెళ్తున్న వారు పుస్తకాల బ్యాగును మోసుకుంటూ ఇంటి నుండి స్కూల్ వ్యాన్ వరకు వచ్చి వ్యాన్ వచ్చే వరకు బ్యాగ్‌ను బుజాన మోస్తూనే ఉంటారు. వారి శక్తికి మించి బరువును మోస్తున్నారని కొందరు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇది వారి ఎదుగుదలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. కొన్ని ప్రైవేటు స్కూళ్లల్లో వారే పుస్తకాలు విక్రయించడం స్కూల్‌కు సంబంధించి పలు రకాల మెటీరియల్స్ ఉండడం అవన్ని కొనడంతో విద్యార్థులకు పుస్తకాల బరువు ఎక్కువవుతుంది. విద్యార్థులు 1వ తరగతి నుండే వారి శక్తికి మించి బ్యాగుల బరువు మోయవల్సిన పరిస్థితి వస్తుంది. కనీసం స్కూళ్లలో తరగతి గదిలో విద్యార్థులకు సపరేట్ డెస్కులు లాంటివి ఉంటే కొన్ని పుస్తకాలు డెస్కులో పెట్టుకుని మిగతావి ఇంటికి తీసుకెళ్లేవారని దీంతో కొంత బరువు తగ్గుతుందని కొందరు తల్లి దండ్రులు అభిప్రాయపడుతున్నారు. కాని ఏ ఒక్క స్కూల్స్‌లో ఇలాంటివి లేవు. విద్యాశాఖ అధికారులు పట్టించుకొని ప్రైవేటు స్కూల్స్‌పై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# విద్యార్థులు విద్యతోపాటు కళల్లో రాణించాలి

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విద్యార్థులు చదువుతోపాటు కళల్లో కూడా రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. జిల్లాకేంద్రంలోని ఏకశిల ఉపాధ్యాయ విద్యా కళాశాలలో జిల్లాస్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాముతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు కళా ఉత్సవ్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యతోపాటు సహ పాఠ్య కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటేనే భవిష్యత్‌లో అనేక రకాల అవకాశాలు లభిస్తాయని ఈసందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో పోటీతత్వం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు కళల్లోకూడా రాణించడంపట్ల కమ్యునికేషన్ స్కిల్స్ పెరుగుతాయని, ఇవి చాలా ముఖ్యమని తెలిపారు. విద్యార్థి దశ చాలా ప్రాధాన్యతతో కూడుకున్నదని, తమ కళలను సృజనాత్మకతను ప్రదర్శించేందుకు విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు మంచి వేదిక అని తెలిపారు. గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, థియేటర్, విజువల్ ఆర్ట్స్, సాంప్రదాయక కథ చెప్పడం మొదలగు విభాగాలలో మండలస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన వారు జిల్లాస్థాయిలో పాల్గొంటారు. జిల్లాస్థాయి విజేతలు అయిన విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో నవంబరు 12తేదీలలో జరిగే పోటీలలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్, డీసీ ఈబీ కార్యదర్శి చంద్రభాను, న్యాయ నిర్ణేతలుగా మల్లికార్జున్, వీరంజని, డీసీ ఈబీ సహాయ కార్యదర్శి రామరాజు తదితరులు పాల్గొన్నారు.



# బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీచేసిన డీటీడీఓ

జనగామ టౌన్, అక్టోబరు 18 (ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోని బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలను శుక్రవారం జనగామ, హన్మకొండ డీటీడీఓ ప్రేమకళ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ప్రేమకళ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుపట్ల శ్రద్ధ వహించి పదవ తరగతిలో టెన్ జీపీఏ సాధించాలని, క్రమశిక్షణ కలిగి ఉంటూ పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరుతీసుకరావాలని కోరారు. ఈసందర్భంగా విద్యార్థులకు పలుసూచనలు, సలహాలు అందచేశారు. ఆదేవిధంగా గ్రామ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మెనూప్రకారం ఆహార పదార్థాలు అందించాలని, ఎలాంటి అనారోగ్యసమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థుల భోజనవిషయమై వంట మనుషులకు తగుసూచనలు చేస్తూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని వారిని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.వాసు, రతన్‌సింగ్, సరోజన, రాజయ్య, వీరన్న, స్వరూప, సారయ్య, పరమేశ్వర్, ఏఎన్ఎం స్వాతి, హెచ్‌డబ్ల్యూఓ హరిచంద్ తదితరులు పాల్గొన్నారు.



## బహిరంగ వేలం వాయిదా

**పాలకుర్తి, అక్టోబరు 18 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి మండలకేంద్రంలో శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అభిషేకం, వాహనపూజ సామాగ్రి మినహాయించి తలనీలాలు, కొబ్బరిచిప్పలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం శుక్రవారం సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం, నల్గొండలో నిర్వహించగా సరైన పాట రాకపోవడంతో వాయిదా వేసినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈనెల 25న శుక్రవారం ఉదయం 11గంటలకు ఆర్‌జేసీ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో హైదరాబాద్‌లో సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు ఈనెల 24న సాయంత్రం 5గంటల లోపు ఆలయం బుకింగ్ కార్యాలయంలో ఒకవేయి రూపాయలు చెల్లించి టెండర్ షెడ్యూల్ పొందాలని కోరారు.

## బోనకొల్లూరుకు బీటీరోడ్డు మంజూరు చేయాలి

**బచ్చన్నపేట, అక్టోబరు 18 (ప్రభాతవార్త) :**

బోనకొల్లూరుకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి బోనకొల్లూరు గ్రామప్రజలు, కాంగ్రెస్‌నాయకులు కలిసి బీటీ రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రం అందచేశారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి బీటీరోడ్డు మంజూరుకోసం కృషిచేస్తానని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రెసిడెంట్ నూకల బాల్‌రెడ్డి, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి, బోనకొల్లూరు గ్రామశాఖ అధ్యక్షుడు బోదాసు స్వామి, బద్దిపడిగ బాల్‌రెడ్డి, చేర్యాల పెద్ద నర్సింహులు, దయ్యాల కొండయ్య, సొప్పరిరాజు, చిక్కుడు మల్లేశం, చిక్కుడు క్రిష్ణ, చిక్కుడు స్వామి, బియ్య యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీటీడీ ఆధ్వర్యంలో భగవద్గీత ఉపన్యాసం

**పాలకుర్తి, అక్టోబరు 18 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ప్రాతఃకాల సమయంలో వేకువజామున శ్రీరామదాసు పోతన భజన మండలి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఇచ్చిన కార్యక్రమంలో మూడవరోజు భగవద్గీత ఉపన్యాసం సోమసత్యం ద్వారా తెలియచేశారు. సోమసత్యం, బొల్లం మల్లేశ్ ఆధ్వర్యంలో భజన సభ్యులు రామాలయంలో హరికీర్తనలతో మార్మోగింది. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ ప్రజల్లో భక్తిభావాలను పెంపొందించి సన్మార్గంలో తీసుకవెళ్లేలా తమ భజన మండలి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో సంకీర్తనలు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## 22న కలెక్టరేట్‌లో జాబ్ మేళా

**జనగామ టౌన్, అక్టోబరు 18 (ప్రభాతవార్త) :**

ఈనెల 22న(మంగళవారం) జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించబడునని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి యం.మల్లయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీలో ప్లేస్‌మెంట్ కొరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, అర్హత, ఆసక్తి గల జనగామ జిల్లా, ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా లేదా రెస్యూమ్‌లతోపాటు విద్యార్హతల సర్టిఫికెట్లతో జిరాక్స్ కాపీలతో ఉదయం 10.30గంటలకు జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎస్-8సమావేశపు గదిలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జె.గీత సెల్ నెంబర్ 7995430401 ను సంప్రదించాలన్నారు.

## మండలంలో ఘనంగా కొమరంభీం వర్ధంతి వేడుకలు

**గార్ల, అక్టోబర్18 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలో కొమరంభీం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమరంభీం 84వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక రెవిన్యూ కార్యాలయం సమీపంలో గల కొమరంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు సంఘం హక్కుల పరిరక్షకోసం కోసం సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు చేసి సాధించుకోవడం జరుగుతుందన్నారు. ఆదివాసీ చట్టాలను పకడ్బందిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు, తెలంగాణ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్రబాధ్యులు మోకాళ్ళ రామచంద్రు, తోడేటి శ్రీనివాస్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఏటిఎఫ్ మండల అధ్యక్షులు జబ్బా వీరస్వామి, ప్రధానకార్యదర్శి కబ్బాకుల వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ తాటిశివ, పట్టణ నాయకులు ఎట్టిరాందొర, పటేల్ తాటిరవి, గుమ్మడి మహేష్, తదితరులున్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## కొమ్మూరిని కలిసిన కాంగ్రెస్‌నాయకులు

**బచ్చన్నపేట, అక్టోబరు 18 (ప్రభాతవార్త) :**

బండనాగారం గ్రామం నుంచి కట్కూరు గ్రామం వరకు 5.5కి.మీ బీటీ రోడ్డును మంజూరు చేయించినందుకు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈకార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌నల్ల నాగుల శ్వేత వెంకన్న, పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, కోల్ల నర్సి రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు చల్లసురేందర్‌రెడ్డి, ఇజ్జగిరి రాములు, గ్రామ కమిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీధర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చల్లరమేష్‌రెడ్డి, జంగిలిస్వామి, ఇజ్జగిరి నరేష్, ఆరేళ్ల భాస్కర్, ఇజ్జగిరి పరుశరాములు, ఎల్ల చంద్రారెడ్డి, బత్తిని సాయిబాబా, కాంగ్రెస్‌పార్టీ యూత్‌గండి సురేష్, ఇతర జిల్లాస్థాయిమండల స్థాయినాయకులు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన ఏవో విక్రమ్‌రావు

**తరిగొప్పుల, అక్టోబరు 18 (ప్రభాతవార్త) :**

తరిగొప్పుల వ్యవసాయ అధికారిగా పెరెట్టి మనో హర్ విక్రమ్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తమ కార్యాలయంలో గల రికార్డులను పరిశీలించి భూసార, వ్యవసాయ పంటల వివరాలను ఏఈవోలను అడిగి తెలుసుకున్నారు. రైతులు వ్యవసాయ పంటల సాగులో సమస్యలు వచ్చినా తమ సేవలను వినియోగించుకోవాలని కోరారు.



# ఆలస్యంగా చేప పిల్లల పంపిణీపై ఆగ్రహం..

### పరిమాణంపై నిలదీత..
### నాసిరకంపై మండిపాటు..
### ఎదుగుదలపై అనుమానం..
### కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే..
### 50శాతం మాత్రమే పంపిణీ..

**ఇల్లెందు, అక్టోబర్ 18 (ప్రభాతవార్త)**

చెపల ఉత్పత్తిని పెంచడం, మత్స్యకారుల సామాజిక, ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కోసం ప్రభుత్వం పూర్తి ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నది. ప్రతి ఏడాది వర్షాకాలానికి ముందే చేప పిల్లల కోసం టెండర్లు పిలవాల్సి ఉంటుంది. అలా చేస్తేనే చెరువులు నిండి అదును వరకు చేప పిల్లల పంపిణీ సాధ్యమవుతుంది. ఆలస్యమైతే చేప పిల్లలను చెరువుల్లో వదలడం సాధ్యం కాదనే విషయం అందరికి తెలిసిందే. ప్రతి ఏడాది మే నెలలో చేప పిల్లల సరఫరాకు సంబంధించిన టెండర్ల మొదలై..ముగిసేవి. కాంట్రాక్టర్లు కూడా సీజన్ మొదలయ్యేలోపూ చేప పిల్లలను జిల్లాలకు చేర్చి నిండి న చెరువుల్లో 100 శాతం ఉచితంగా వదలడంతో వాటి ఎదుగుదల బాగుండేది. కానీ అందుకు విరుద్ధంగా చేప పిల్లల పంపిణీలో తీవ్ర జాప్యం జరగడంతోపాటు నాసిరకం, జీరో సైజు చేప పిల్లలను పంపిణీ చేయడంతో మత్స్య సహకార సంఘాల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

ఇల్లెందు మండలంలో సుమారు 56 కుంటలు, 6 పెద్ద చెరువులున్నాయి. వీటికి అవసరమైన 9,47,700ల చేప పిల్లలను పంపిణీ చేయాల్సి ఉండగా ఈ సంవత్సరం 50శాతం అంటే 4,73,850 మాత్రమే ప్రభుత్వం పంపిణీకి ఆదేశాలిచ్చింది. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఆ చేప పిల్లల పంపిణీకి అధికారులు ఉపక్రమించారు. అయితే సీజన్ దాటిన తర్వాత చేప పిల్లలను చెరువుల్లో వదిలితే వాటి ఎదుగుదల సరిగ్గా ఉండదు. జులై, ఆగస్టు మొదటి వారంలో చేప పిల్లల పెంపకాన్ని కుంటల్లో మొదలు పెట్టాల్సి ఉంటది. పెద్ద చెరువుల్లో అయితే ఆగస్టు, సెప్టెంబర్ రెండవ వారంలో చేప పిల్లలను వదిలితే ఎదుగుదల ఉంటుంది. అప్పుడే చేపల ఉత్పత్తి బాగా ఉంటుంది. లేదంటే ఏ రకమైనా చేపైనా సరే బరువు అంతంత మాత్రమే ఉంటుందని సంఘ సభ్యులు అంటున్నారు. అయితే ప్రభుత్వం ఆలస్యంగా చేప పిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టడంతో కాంట్రాక్టర్లు నాసిరకం చేప పిల్లలను మత్స్యకారులకు అంటగడుతున్నారని ఆరోపణలున్నాయి.

మండిపడ్డ మత్స్య సహకార సంఘ సభ్యులు..

ప్రభుత్వం ఈ ఏడాది 50శాతం మాత్రమే చేప పిల్లలను పంపిణీ చేస్తున్న విషయం గాని, నాసిరంగా, పరిమాణం సరిగాలేని చేపలను ఇస్తున్న విషయంగాని తమకు ఎందుకు చెప్పలేదని అధికారులపై మండిపడ్డారు. ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయకుండా, అవగాహన కల్పించకుండా ఎందుకు పంపిణీ చేసేందుకు వచ్చారని నిలదీశారు. ఇదే విషయం ముందుగా చెబితే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేవారిమని అన్నారు. ఇంత ఆలస్యంగా పంపిణీ చేస్తే ఎలా చేపలు ఎదుగుతాయని ప్రశ్నించారు. కేవలం రెండు మూడు నెలల్లో చేప ఎదుగుదల ఉండకపోగా అదను వచ్చేనాటికి కప్పలు, కొంగలు చేప పిల్లలను తింటాయన్నారు. తాము పడ్డ కష్టమంతా పూడిదలో పన్నీరులా మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో తాము చేప పిల్లలను తీసుకెళ్లమని తెగేసి చెప్పారు. దీంతో ఉన్నతాధికారులకు ఫోన్ చేసి 50 శాతం నుండి 75శాతానికి పెంచి చేప పిల్లలను ఇస్తామని చెప్పడంతో అయిష్టాంగానే ఒప్పుకున్నారు.

టెండర్లు ఆలస్యం కావడంతో..

టెండర్లు ఈ ఏడాది జులై నెలలో జరగడంతో చేప పిల్లల పంపిణీలో జాప్యం జరిగిందని మత్స్య శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారి ఇంతియాజ్ తెలిపారు. సహకార సంఘ సభ్యుల అభ్యంతరాల మేరకు 50శాతమే ఇస్తున్న చేప పిల్లలను 75శాతానికి పెంచి ఇస్తున్నామని అన్నారు. సభ్యులు తెలిపిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

# పత్తి చేనులను పరిశీలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు

*ఖానాపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలో పత్తి చేనులను రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ ప్రతినిధులు శుక్రవారం పరిశీలించారు. ఈ సంవత్సరం వర్షాలు పడిన వెంటనే ఖానాపురం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సన్న, చిన్నకారు రైతులు సుమారు 5వేల ఎకరాలలో పత్తి పంట సాగు చేయడం జరిగింది. రైతులు కష్టపడి దుక్కులు దున్ని విత్తనాలు నాటి, ఎరువులు వేసి, ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఇవ్వకున్నా, అప్పులు చేసి అన్ని పెట్టుబడరులు పూర్తి చేసి పంట కోసం ఆశగా ఎదురుచూస్తున్న సమయంలో అకాల వర్షాలతో పత్తిచేలలో ఉన్న పూత, కాయరాలిపోయి దిగుబడి లేక రైతులు నష్టపోవడం జరిగింది. ప్రతి ఎకరాకు 35000 నుండి 40000 వరకు పెట్టుబడులు పెట్టిన రైతుకు సగటున ఎకరాకు 10 క్వింటాల పత్తి



దిగుబడి రావలసి ఉండగా, ఒకటి రెండు క్వింటాలు మాత్రమే రావడం వలన చేసిన శ్రమ పోను పెట్టుబడి కూడా నష్టపోయి అప్పులపాలు అవుతున్నాయి. ఈ సమయంలో ఆదుకోవలసిన ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదు. రైతుల బాదలను గమనించి ఈ రోజు రైతులతో కలిసి బీఆర్ఎస్ మండల నాయకులు క్షేత్ర స్థాయిలో పత్తి చేలను పరిశీలించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తగినపరిహారం ఇప్పించి పత్తి రైతులను ఆదుకోవాలన్నారు. వచ్చిన కొద్దిపాటి దిగుబడికి రైతులు సరైన ధర పొందటం కొరకు సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే స్థానిక గౌరవ శాసన సభ్యులు దృష్టి పెట్టి రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని మండల రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, మాజీ సర్పంచ్‌లు కూస ప్రవీణ్‌కుమార్, భూక్య పద్మావతి, వెంకన్న, పద్మ, అవోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్‌కే యాకుబ్‌పాషా, పాయిండ్ల యాదగిరి, దారావత్ బుచ్యనాయక్, క్లస్టర్ ఇంచార్జిలు ఎస్‌కే. మౌలాన, వేల్పుల లింగయ్య, సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మాలధరణ ప్రారంభం

*నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



స్థానిక నర్సంపేట పట్టణం యందు శ్రీశ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో గర్భగుడి ఆవరణంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో భక్తులు పాల్గొని మణికంఠశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప మాలదార ప్రారంభించడం జరిగింది.

## బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో డిగ్రీ ప్రవేశ గడువు పొడగింపు

*నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



డా.బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశ గడువు పెంపు అక్టోబర్ 30 వరకు ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్, డా.బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2024-2025 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశ పగడువు పెడిగించిందని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశ్రాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్, కోఆర్డినేటర్ డా.వి.పూర్ణచందర్, శుక్రవారం ఒక ప్రకటన తెలియజేశారు. ఇంటర్ లేదా ఓపెన్ ఇంటర్, రెండు సంవత్సరాల ఐటిఐ, డిప్లమా పూర్తి చేసి, ఆసక్తి కలిగిన వారు అక్టోబర్ 30వ తేదిలోపు సంబంధిత వెబ్సైట్ నమోదు చేసుకొని సర్టిఫికెట్స్‌తో సహాయ కేంద్రానికి వచ్చి దృవీకరణ చేసుకొని వారిని నిర్దేశించిన ఫీజు ఆన్లైన్లో చెల్లించి ప్రవేశం పొందగలరని ప్రిన్సిపాల్ తెలియజేశారు. సమావేశంలో అదేవిధంగా రెండవ సంవత్సరం మూడు సంవత్సరం. ట్యూషన్ ఫీజు చెల్లించేవారు కూడా అక్టోబర్ 30లోపు చెల్లించవచ్చని వారు తెలియజేశారు. పూర్తి వివరాలకు 7382929577ను సంప్రదించగలరని లేదా సహాయ కేంద్రంలో సంప్రదించగలరని తెలియజేశారు లేదా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో వివరాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*చెన్నారావుపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు శుక్రవవారం పరామర్శించారు.గ్రామానికి చెందిన పడిదం కట్టస్వామి ఆర్ఎంపీగా సేవలందిస్తూ గుండెల్లో గ్రామంలో స్థిరపడ్డారు.గత కొన్ని రోజులుగా ఆయన భార్య పడిదం నవనీత అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందింది.ఈ మేరకు విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకులు ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వీరి వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ వైస్ ఎంపీపీ భరత్, బోనగిరి సారయ్యా, బాధవత్ వీరు నాయక్, బాధవత్ పెద్ద వీరు, భూక్య సురేష్, ముత్యం భద్రయ్యా, పెద్దమ్మల రాజేందర్, లావుడ్యా వెంకన్న, భూక్య రవి, ఆకుల అశోక్, షేక్ కయాజ్, ఒంటరి బాబు, ఒంటరి రాజు, పడిదం కట్టస్వామి, కరెడ్ల శివ ఇస్లావత్ రాంచంద్రు, బోనగిరి ప్రశాంత్, బాధవత్ సంతోష్, బాధవత్ సురేష్, సంతోష్ , రవి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా క్లెయిమ్ చెక్ అందజేత

**-నర్సంపేట బ్రాంచ్**

*నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



ఇటీవల నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే.దానికి సంబంధించిన భీమా క్లెయిమ్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నర్సంపేట బ్రాంచ్ వారు 21,37,500(ఇరవై ఒక్క లక్ష ముప్పై ఏడువేల ఐదువందల రూపాయలు) భీమా క్లెయిమ్ వారి నామినీ అయినటువంటి కృష్ణవేణికి అందజేయడం జరిగింది.వారు సంవత్సరానికి 1,09,000 ప్రీమియంతో పాలసీ మూడు సంవత్సరాలపాటు చెల్లించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానిక శ్రీరామ లైఫ్ ఇన్సురెన్సు బ్రాంచిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ ఎస్ఐ చేసిన పాలసీ వారి కుటుంబ ఆర్థిక అవసరాలకు ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు పాలసీ చేసుకోవడం ఆపద సమయంలో ఆర్థిక రక్షణ లభిస్తుందని ఇన్సురెన్స్ అనేది ఒక సామాజిక సేవ అని చెప్పారు. డివిజనల్ మేనేజర్ వరప్రసాద్ మాట్లాడుతూ ఏజెంట్స్ పాలసీలు చేయించడం వల్ల ఎన్నో కుటుంబాలకు పొదుపును అలవాటు చేయడం, కష్ట సమయంలో వారికి ఆర్థిక తోడ్పాటును ఇవ్వడం జరుగుతుందని, ప్రతి కుటుంబం తప్పని సరిగా బీమా చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎం యాదండ్ల రాజు, డెవలప్మెంట్ ఆఫీసర్లు సుధాకర్, అనిల్, కిస్టునాయక్, యాకుబ్, రమాదేవి, రవీందర్, రాజయ్యా, పార్థు, ఉద్యోగులు, గాజు శివాజీ, మధూకర్, ప్రవీణ్, మనోజ్, రాధిక, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సార రవాణా చేస్తున్న ద్విచక్ర వాహనాల స్వాధీనం

*నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



మండలం లోని పర్శనాయక్‌తండా నుండి నాగుర్లపల్లి నర్సంపేటలకు కొందరు వ్యక్తులు అక్రమంగా నాటుసారాను రవాణా చేస్తున్నారని ఖచ్చితమైన సమాచారం మేరకు నాగుర్లపల్లి గ్రామ శివారులో నర్సంపేటలోని మాదన్నపేటరోడులో వాహన తనిఖీలు నిర్వహించగా పర్శనాయక్‌తండాకు చెందిన బానోతు రాజేంద్రప్రసాద్ బీమ్లా, బానోతు సాంబయ్య, ఉప్లా అనే ఇద్దరు వ్యక్తులు నాటుసారాను రవాణా చేస్తూ పట్టుబడడం జరిగిందని వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలను మరియు 11 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ దాడులలో ఎస్ఐలు శార్వాణి, రాజన్న సిబ్బంది, రామ్మూర్తి, నాగరాజు, దిలీప్, రంజిత్, హైమద్, వినోద్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలి

**-బీఆర్ఎస్ మండల పార్టీ డిమాండ్**

*నర్సంపేట, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో కార్యాలయలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా ఎంపిక చేస్తేనే నిజమైన అర్హులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అలా కాకుండా ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకుల చేత కమిటీలు ఏర్పాటు చేసి నిజమైన అర్హులకు అన్యాయం చేయాలని చూస్తుందని కావు వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి గ్రామ సభలో నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, క్లస్టర్ ఇంచార్జిలు, మంచిక నర్సయ్య, మోతె పద్మనాభరెడ్డి, కోమల్ల గోపాల్‌రెడ్డి, కొడారి రవి, మోటూరి రవి, తుత్తురు రమేష్, తాళ్లపెల్లి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 నాణేలు మేము తీసుకుంటాం

**- మీరు తీసుకోండి: యూబీఐ**

*నెక్కొండ, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



రూ.10 నాణేలు చెల్లుబాటు విషయంలో ప్రజలలో ఉన్న అపోహలను తొలగిస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెక్కొండ కార్యాలయం క్యాషియర్ అజయ్ ప్రచార కార్యక్రమం శుక్రవారం రోజున చేపట్టారు. రూ. 10 నాణేలను వ్యాపారులకు ఇస్తూ ప్రజలకు వివరించాలని ఆయన ఎవరైనా 10 రూ. నాణేలు అపోహ ఉంటే మేము తీసుకుంటాం. మీరు తీసుకోండి అంటూ అధికారులు నినాదిచ్చారు.

# గ్రూప్ త్రీ పరీక్ష నిర్వహణకు ఎంపిక చేసిన కేంద్రాలను వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు ఎంపిక చేసిన కేంద్రాలను వెబ్సైట్‌లో అప్‌లోడ్ చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) చైర్మన్ మహేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ టిజిపిఎస్సీ కార్యాలయం టిజిపిఎస్సి చైర్మన్, సభ్యులు గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలను చర్చించారు. జిల్లా స్థాయిలో సన్నాహాలు, కేంద్రాలు ఏర్పాట్లు,




సెక్యూరిటీ, పరీక్షా విధానం మరియు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం వంటి విషయాలపై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా పేపర్లు భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పరీక్ష నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ఎస్పీ బోనాల కిషన్, ఆపరేషన్స్ డిఎస్పీ నారాయణ, పరీక్ష పర్యవేక్షణ కో ఆర్డినేటర్ వెంకన్న, అదనపు కో ఆర్డినేటర్ అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి నిధులు కేటాయిస్తాం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-ఎమ్మెల్యేను కలిసిన గౌడ సంఘం నేతలు**

*గణపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి నిధులు కేటాయిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. శుక్రవారం గణపురం నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం నాయకులు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసి రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సొంత నిధులతో రూ. 20 లక్షల మంజూరు చేస్తానని గౌడ సంఘం నేతలకు హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గండ్రకు గణపురం గౌడ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురంలో గౌడ సంఘం అధ్యక్షులు మాదాసు రవి గౌడ్ ఉపాధ్యక్షుడు మండల రవికుమార్ కార్యవర్గ సభ్యులు పల్లె రమేష్ పల్లె సదయ్య పోశాల రాజయ్య రావుల అశోక్ అరెల్లి కుమార్ గౌడ్‌లతోపాటు మాజీ గౌడ సంఘం అధ్యక్షులు గౌరవ పెద్దమనుషులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షున్ని కలిసిన విజయగిరి సమ్మయ్య

**-బీసీ కులగననకు సహకరిచినందుకు కృతజ్ఞతలు**

*మల్హర్‌రావు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు విజయగిరి సమ్మయ్య శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను హైదరాబాదులని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజే శారు. కామారెడ్డి బీసీ డిక్లేషన్ అమలు చేస్తు జీవో 18 విడుదల చేసి బీసీ కుల గణనకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా స్థానిక సంస్థలో ఎన్నికల్లో బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చే విధంగా సహకరించాలని కోవడం జరిగిందని సమ్మయ్య తెలిపారు.



## లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందేలా చూడాలి

**-ఫిర్యాదు చేసిన తహసిల్దార్ స్పందించికపోవడం విచారకరం**

**-యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు**

*మల్హర్‌రావు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల మరియు ఇతర గ్రామాలతో పేద ప్రజల కోసం ప్రభుత్వం పంపిణీ చేసే రేషన్ బియ్యం పంపిణీలో రేషన్ డీలర్లు భారీ అవకతవకలకు పాల్పడుతన్నట్లు యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు ఆరోపించారు. మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు బియ్యం కోసం షాపుల వద్దకు వెళ్తే సాంకేతిక సమస్య ఉందని ప్రజలకు తిప్పి పంపిస్తున్నారని అంతేకాకుండా బియ్యానికి బదులు నగదు లేదా ఇతర వస్తువులు అంటగడుతూ రేషన్ దుకాణాలను చిన్ననాటి కిరాణా దుకాణాలగా మార్చారని ఆరోపించారు. ఇట్టి విషయంపై పలుమార్లు మండల తాసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన ఎలాంటి విచారణ చర్యలు చేపట్టకపోవడంలో ఉన్న అంతర్యం ఏమిటని అక్కల బాపు ప్రశ్నించారు. పేదల బియ్యం అర్ధరాత్రి అక్రమ రవాణా జరుగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ఆయన అన్నారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యుత్ ఘాతంతో రైతు మృతి

*మల్హర్‌రావు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ పరిధిలో యాదండ్ల గట్టయ్య (50) అనే రైతు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామ శివారులో గల వ్యవసాయ పంటను అడవి పందుల బారీ నుండి రక్షించుకోవడం కోసం తను ఏర్పాటు చేసుకున్న విద్యుత్ కంచకు అనుకోకుండా తగలడంతో రైతు గట్టయ్య శుక్రవారం ఉదయం తన వ్యవసాయ పొలం వద్దనే మృతి చెందాడు. వివరాలు తెలుసుకున్న కుటుంబ సభ్యులు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మునిరుగా విలపించారు. సమాచారం అందుకున్న కొయ్యూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ ఆసుపత్రికి తరలించారు.

## నున్నా నారాయణ ఆశయాలబాటలో నడవాలి

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*

సిపిఎంపార్టి సీనియర్ నాయకులు నున్నా నారాయణ ఆశయాల బాటలో నడవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ పార్టి శ్రేణులను కోరారు. వర్ధంతి సందర్బంగా స్థానిక మంగపతిరావు భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ఉన్నత కుటుంబంలో పుట్టి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతాలలో బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. పార్టిసిద్ధాంతాలను నమ్ముకొని నిబద్ధతతో తుదిశ్వాస వరకు పార్టి బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొన్ననాడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అన్నారు. జిల్లా, మండల నాయకులు భూక్య హరినాయక్, గడ్డిపాటి రాజారావు, కందునూరి ఈశ్వరలింగం, అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవిందు, అలవాల సత్యవతి, మల్లెల నాగమణి, తాళ్ళపల్లి రమా, చింత ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## పైసా ఇస్తానే పని అనేది అవాస్తవం : శ్రీనివాస్ తహసిల్దార్ భూపాలపల్లి

*భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

భూపాలపల్లి తాసిల్దారన కార్యాలయంలో కాంట్రాక్ట్ ఉద్యోగి ఇష్టారాజ్యమనే సాయంకాల దినపత్రికలో ప్రచురితమైన వార్త అవాస్తమని భూపాలపల్లి తహసిల్దారన వై శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయమై సంబంధిత పోన్నం సరోజన పేరును పోన్నం సమ్మక్కగా మార్చుటకై తాసిల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ సెక్షన్ ఉద్యోగి 4వేల రూపాయలు తీసుకున్నాడని న్యూస్ సాయంకాల దినపత్రికలో ప్రచురితమైతే పొన్నం సారమ్మ కుమారుడు అయినటువంటి పొన్నం శ్రీనివాస్ మరియు బండి తిరుపతి, మామిళ్ల శ్రీనివాస్ అనేవారు భూపాలపల్లి తాసిల్దారన ముందర హాజరై పొన్నం సమ్మక్క పని నిమిత్తం తాసిల్దారన కార్యాలయంలో ఎవరికి కూడా ఎలాంటి డబ్బులు ఇవ్వలేదని మరియు ఏ న్యూస్ ఛానల్‌ను మేము సంప్రదించలేదని న్యూస్లైల్ పత్రికలో వచ్చిన వార్తకు మాకు ఎలాంటి సంబంధం లేదని అది అంత అవాస్తమని పొన్నం సమ్మక్క కుమారులు తెలిపారు.

## కుటుంబ దాడి ఘటనలో ఐదుగురికి రిమాండ్

**-ఎస్ఐ రేఖ అశోక్**

*గణపురం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

బుద్దారం గ్రామంలో గత మంగళవారం రాత్రి గంధం కుమారస్వామి, పరమేష్‌ల ఇండ్లపై విచక్షణారహితంగా దాడి చేసిన ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ శుక్రవారం తెలిపారు. రెండు కుటుంబాల మధ్య ఆస్తి తగాదా విషయమై ఈ దాడులు జరిగాయని జరిగిన సంఘటనపై పూర్తి విచారణ జరిపిన అనంతరం నిందితులను గుర్తించడం జరిగిందని ఎస్ఐ వివరించారు. కేసు నమోదు చేసి రిమాండ్కు పంపిన వారిలో గంధం నాగరాజు (నరేష్) మంజేల దేవేంద్రా, మంజేల రవి, వల్లెపు హరీష్, అలకుంట సురేశ్‌లు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్ఐ రేఖ అశోక్ హెచ్చరించారు.

## డీపీఎల్ - 9 విజేతలకు బహుమతులు అందజేత

*కాటారం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో నిర్వహించిన ధన్వాడ ప్రీమియర్ లీగ్ తొమ్మిదవ సీజన్ ఫైనల్ మ్యాచ్లో ప్రథమ బహుమతి మహి 333 మరియు ద్వితీయ బహుమతి సాన్వి జట్లకి తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాక మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు శ్రీను బాబు ఆదేశాల మేరకు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీపన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిడి వెంకట్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...డీపీఎల్-9 నిర్వహించిన నిర్వాహకలు ధన్వాడ యూత్ కాంగ్రెస్ నాయకులకి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. విద్య ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అలాగే విజయం సాధించిన జట్లకి శుభాకాంక్షలు తెలుపి ఓటమి చెందిన జట్లు దిగులు చెందకుండా ఓటమే గెలుపుకు తొలిమెట్టులా భావించి ముందుకు సాగాలని తెలియజేశారు. కార్యక్రమంలో క్రీడాకారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మద్ధతు ధరలకే ధాన్యం కొనుగోలు

**-జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**

*మహబూబాబాద్,అక్టోబర్18,ప్రభాతవార్త:*

రైతులు పండించిన పంటలకు ప్రభుత్వ మద్ధతు ధరలకే ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వానాకాలం 2024-25 వరిధాన్యం మద్ధతు ధర ఏగ్రేడ్ రకం రూ.2320, సాధారణ రకం రూ.2300, ప్రతి క్వింటాకు బోనస్ రూ.500అధనంగా సన్నరకం రూ.2820 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ యెడాదిలో జిల్లాలో ఐకెపి 64, పిఎసిఎస్ 153, జిసిసి 11, మెప్మా 2, డిఎఫ్‌పిసిఎల్ 3,



ఏఎంసి 1 మొత్తం 234ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నేరుగా రైతు ఐరిస్ ద్వారా కొనుగోలు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎస్‌ఓ ప్రేమ్‌కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిహెచ్‌ఓ మరియన్న తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యనారాయణ**

*బయ్యారం,అక్టోబర్18,ప్రభాతవార్త:*



మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో మొక్కజోన్నతో పాటు వరి, పత్తి ప్రధానమైన పంటలని గిరిజనులు, గిరిజనేతరులు మొక్కజోన్న పంటలను విస్తృతంగా సేద్యం చేస్తారని దీన్ని ఆసరాగా చేసుకొని వ్యాపార వర్గాలు కల్తీ విత్తనాలు అంటగట్టి రైతులను నిలువునా మోసం చేశారని దసరు వ్యాపారస్తులను చర్యలు తీసుకోవాలని ఏఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహాశీల్దారు కార్యాలయం ఎదుట రైతులతో కలసి ధర్నా నిర్వహించి తహాశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్ వ్యాపారుల వద్ద వేలాది రూపాయలు వడ్డీకి తెచ్చి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. అతివృష్టి, అనావృష్టి వలన రైతులకు నష్టం వాటిల్లగా వ్యాపారులు కల్తీ విత్తనాలు విక్రయించి రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. వ్యాపారులు కల్తీ విత్తనాలు విక్రయిస్తుంటే రెవెన్యూ, వ్యవసాయ అధికారులు కనీసం చర్యలు తీసుకోకపోవడం బాధాకరం అన్నారు. తక్షణమే నకిలీ విత్తనాలు విక్రయించిన వ్యాపారులపై చర్యలు తీసుకొని అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతంగానికి నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోత్ నర్సింహా, నాయకులు నాగేశ్వర్‌రావు, మురళీకృష్ణ, బిక్షం, శ్రీధర్, రాకేష్, మధు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌జైలును సందర్శించిన డిఐజి సంపత్‌కుమార్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్18,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా సబ్‌జైలును శుక్రవారం తెలంగాణ జైళ్లశాఖ డిఐజి మాధారపు సంపత్‌కుమార్ సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా వచ్చిన డిఐజిని వరంగల్ జిల్లా సబ్‌జైళ్ల అధికారి విజయ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఐజి జైలు అంతా కలియతిరిగి ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, జైల్లో అమలు చేస్తున్న పద్ధతుల విషయాన్ని సబ్‌జైలర్ మల్లెల శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. జైల్లో పరిశుభ్రత, పచ్చటి వాతావరణం, ఖైదీల సంక్షేమం పట్ల డిఐజి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. అనంతరం డిఐజి సంపత్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జైలు ఉన్నతాధికారులు పట్టేం బిక్షపతి, సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, సదా నిరంజన్, సిబ్బంది పాల్గొన్నారు.



## క్రీడలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*



క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృడత్వాన్ని పెంచుతాయని, గ్రామీణ స్థాయిలో క్రీడానైపుణ్యాలను వెలికితీసేందుకు గ్రామాలలో క్రీడలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని మండలవిద్యాధికారి మంకిడి వీరభద్రరావు అన్నారు. శ్రీవేటవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని క్రీడాకారులను, కళాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలనే సదుద్దేశ్యంతో జాంకీరాజు మెమోరియల్ 32వ వార్షికోత్సవం సందర్బంగా బంజార యువజన సేవాసంఘం ఆద్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని మర్రిగూడెం శ్రీవెంకటేశ్వరస్వామి మినిస్టేడియంలో నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను ఎంఈఓ వీరభద్రరావు సంఘం వ్యవస్థాపకులు, రిటైర్డ్ రైల్వే ఉన్నతాధికారి, ఆలయకమిటి మాజీచైర్మన్ భూక్య కస్నానాయక్, కమిటి సభ్యులు,లతో కలిసి ముందుగా క్రీడాజ్యోతిని వెలింగించి క్రీడలను ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు గ్రామస్థాయిలో నిర్వహించే క్రీడలను వినియోగించుకొని తమనైపుణ్యాన్ని పెంపొందిచుకోవాలని సూచించారు. క్రీడాపోటీలతో గ్రామాల, క్రీడాకారుల మద్య స్నేహభావం, పెంపొందించుకోవాల్సిన క్రీడానైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతియేటా క్రీడలను నిర్వహించడం, ప్రోత్సాహక బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. క్రీడాపోటీలలో నాలుగు జిల్లాలు మానుకోట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాలకు సంబందించిన టీంల క్రీడాకారులు తలపడనున్నారన్నారని సంఘం అద్యక్షులు భూక్యరాంసింగ్ తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం అద్యక్షులు భూక్య రాంసింగ్, భూక్య రమేష్, మాళోత్ శాంతికుమార్, భూక్య.హరినాయక్, భీముడు, కాంగ్రెస్‌పార్టీ మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, చిలకబాబు, భూక్య నాగేశ్వరావు, మాజీఎంపిపి లాల్‌నాయక్, రాముగౌడ్, మల్లిబాబు, హెచ్‌ఎం రామచంద్రు, పిఈటీలు, పిడిలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీనిధి సంఘాలకు నోటీసులు అందజేత

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*



స్త్రీనిదిలో బకాయి పడిన సంఘాలకు స్త్రీనిధి రిజినల్ మేనేజర్ ఎస్ మధుసూదన్ ఆద్వర్యంలో శుక్రవారం నోటీసులు జారిచేశారు. గార్ల జీవంచిపల్లిలోని స్త్రీనిధిలో బకాయిపడిన సంఘాలను సందర్శించి నోటీసులు అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు నోటీసులు జారిఆయన సంఘాల సభ్యులు బకాయిపడిన సొమ్మును వాయిదా ప్రకారం చెల్లించాలని ఆదేశించారు. లేనియెడలా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్త్రీనిధి మేనేజర్ మారుతి, సిసి లక్‌పతి, మండల మేనేజర్ రవి, గ్రామసంఘం సహాయకురాలు సునిత, గ్రామసంఘం అద్యక్షురాలు కృష్ణవేణి, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## మేఘ గర్జన సభను జయప్రదం చేయాలి

**-పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్18,ప్రభాతవార్త:*




ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు 50వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో అక్టోబర్ 21న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మేఘ గర్జన సభను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సంబందిత గొడపత్రికను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిఎస్‌యు 50వసంతాల ప్రయాణంలో శాస్త్రీయ విద్యాసాధనకై, సమసమాజ స్థాపనే లక్ష్యంగా పోరాటాలను నిర్వహిస్తూ విద్యారంగంలో మౌళిక వసతుల కల్పనకై ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాదించిందన్నారు. అదేవిధంగా ఈ నెల 25న వరంగల్ ఆర్ట్స్ కళాశాలలో స్పూర్తి సభలను నిర్వహిస్తున్నామని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్, నవీన్, భరత్, రామారావు, ఝాన్సీ, ప్రవళిక, సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాది నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-డాక్టర్ జి.రవినాయక్**

*మరిపెడ,అక్టోబర్18,ప్రభాతవార్త:*



క్షయవ్యాదిని నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లైతే క్షయవ్యాదిని శాశ్వతంగా దూరం చేయవచ్చని హెచ్‌పిసి వైద్యాధికారి డాక్టర్ రవి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలో 44మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి శాంపిళ్లను జిల్లా కేంద్రానికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు జ్వరం, దగ్గు, జలుబు రాగానే వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. సాధారణ దగ్గు, జ్వరం తొందరగానే నయం అవుతుందని టిబి వ్యాది సోకిన వారికి వచ్చిన జ్వరం, దగ్గు తొందరగా తగ్గదన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించుకొని తొలుత మెడిసిన్ వాడినట్లైతే తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. టిబి సోకిన వారికి ప్రభుత్వం నుండి రూ.500పారితోషికం ఆరు నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుదర్శన్, ఆచార్యులు, ల్యాబ్ టెక్నిషియన్ అనిత, రవికుమార్, హెల్త్ అసిస్టెంట్ నర్సయ్య, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి డిగ్రీ అడ్మిషన్ల గడువు పెంపు

*గార్ల, అక్టోబర్18 ప్రభాతవార్త:*

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటి డిగ్రీ బిఏ, బికాం, బిఎస్సి కోర్సులలో అడ్మిషన్లకు గడువు ఈనెల30వ తేది వరకు పొడిగించినట్లు గార్ల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రాజు ఒక పత్రికా ప్రకటనలో పెర్కోన్నారు. గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీసెంటర్ 211లో ప్రవేశం పొందగోరు విద్యార్థులు మీసేవా కేంద్రంలో ఆన్‌లైన్ ధరఖాస్తులు చేసుకొని ధరఖాస్తు ఫారం, ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఒక జత జీరాక్సు సెట్‌ను తీసుకొని స్టడీసెంటర్‌లో సంప్రదించి వెరిఫికేషన్ చేసుకోగలరని సూచించారు. పూర్తి వివరాలకు 7382929811 సెల్‌నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ పెర్కోన్నారు.

# పార్టీ అందరిది,కొత్తపాత అనే తేడా లెందుకూ..?

**మెజారిటీ 50వేల వచ్చిందంటే**

**అందరి కృషితోనే**

**విచక్షణ,మతిస్థిమితం**

**కోల్పోయి మాట్లాడుతున్నారు**

నెల్లికుదురు,అక్టోబర్ 18,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అంటేనే అందరిని కలుపుకుపోయే పార్టీ అని,అంతే కానీ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి ప్రెస్‌మీట్లో మాట్లాడిన విధంగా కొత్త,పాత నాయకులు,అముగ్గురే చేస్తున్నారు, ఉరికిస్తాం, బట్టలూడదీస్తాం, అనడంతో పాటు ఎమ్మెల్యే డా.మురళినాయక్‌పై మాట్లాడిన పదజాలాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, గురువారం మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ పెట్టి పార్టీనాయకులపై వ్యక్తిగతంగా,పార్టీ పరంగా, ఎమ్మెల్యేపై అవాక్కులు,చవాక్కులు పెలిన నాయకుల్లారా మరోసారి ఈలాంటి సంఘనలను పునరావృతం అయితే ఊరుకోమని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్‌రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్‌లు హెచ్చరించారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వందలాది మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...గతంలో మండలంలో కాంగ్రెస్ పార్టీనుండి నిలపడటానికి నాయకులు లేని పరిస్థితుల్లో పక్కపార్టీల నుండి కాంగ్రెస్ పార్టీపై ప్రేమ,సౌమ్యుడు మురళినాయక్‌ను మద్దతు ఇవ్వాలని వేలాదిమంది నాయకులు,కార్యకర్తలు జనసముద్రంలా కాంగ్రెస్‌పార్టీలో చేరితేనే నాడు నేటి స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ గెలుపుకు మండలంలో మెజారిటీ 50వేల వచ్చిందంటే అందరి కృషితోనే సాధ్యమైందన్నారు.అంతేకానీ ఏఒక్కరి వల్లనో ఈ భారీ మెజారిటీ సాధ్యం కాదన్నారు.గెలుపుకు కొత్తపాత లేదుకానీ, గెలిపించిన తరువాత కొత్త,పాత వారు అనే పదం మీరు వాడటం మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గుర్తుంచుకోండి పార్టీలో కొత్త,పాత అనే విదానం మానుకొండి,నేను అనే అహం భావాన్ని మరిచి మనం,మనందరం అనే పదాలతో ముందుకు నడువాలి అంతేకానీ నేను గొప్ప,ఊర్లోకి రానివ్వం,తిరగనివ్వం అంటే మీ ఉద్దేశ్యం ఏమిటో ప్రజలకు అర్థమౌతుందన్నారు. మేము పార్టీలో గత 30సంవత్సరాలుగా కొనసాగుతున్నామని,నిన్న మొన్న వచ్చినా మీరా మమ్మల్నీ ప్రశ్నించేదని చమత్కరించారు .మానుకోట ఎమ్మెల్యేగా టికెట్ డా.మురళినాయక్ వచ్చినప్పుడు మొదటిసారిగా నెల్లికుదురు బస్టాండ్ అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్‌కు పూలమాలలు వేసి,ఉప్పెనలా,ఓ ప్రభంజనంలా కదిలివచ్చిన ప్రజలకు మురళినాయక్ అబివాదం చెప్పుంటే మొఖం చాటేసి ఇంట్లో దాక్కున్న మీరు,ప్రస్తుత ఎమ్మెల్యే డా.మురళినాయక్ దగ్గరకు రాలేక తప్పుకు తిరుగుతున్నది నిజం కాద అన్నారు? మీము ఎప్పుడైనా వ్యక్తిగతంగా మీమ్మల్ని వద్దు అన్నామా,తిరుగొద్దు అన్నామా? మీరు కలిసివస్తే మేము కలుపుకుపోయ్యే వాళ్ళం,అంతేకాని మీరు వర్గాలు చేసుకుంటూ నీతులు మాట్లాడటం సరికాదని సూచించారు.మాకు వర్గాలు లేవ్,కొత్తపాత లేదు,పార్టీ బలోపేతం,కార్యకర్తల కష్టాల్లో అండగా ఉండటం కాంగ్రెస్ పార్టీకి సైనికుల్లా పనిచేయడమే మా ముందున్న కర్తవ్యం,లక్ష్యం అన్నారు.మీరు మీ ఇకనుండైనా వైఖరిని మార్చుకుని అందరితో కలిసి,కలుపుకుపోయి పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడాలని,అంతేకానీ బేషాజాలతో ఎవ్వరు ఏమి సాధించలేరని హితవు పలికారు.పార్టీ కార్యకర్తకు ఆపదవస్తే ఎంపి వద్దకు,ఎమ్మెల్యే వద్దకు వెళ్తాడు,అంతేకాని మీరు ఎమ్మెల్యే వద్దకు రాకపోగా,పైనుండి ఎమ్మెల్యేపై అనుచిత వాఖ్యలు చేయొద్దని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పులి వెంకన్న,మద్ది రాజేష్,నలుగు హన్మంతు,పట్నంశెట్టి నాగరాజు, యాకసాయిలు,పెరుమాండ్ల మల్లేషం,రావుల సతీష్,తూళ్ళ నరేందర్,వెలిశాల దేవేందర్‌రావు, మాజీ సర్పంచ్ బొమ్మెర అశోక్,కొప్పు శ్రీను, దేవేందర్ నాయక్,గౌస్ పాషా,ప్రశాంత్‌లతోపాటు వందలాది మంది పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రాష్ట్రస్థాయి సాంస్కృతిక పోటీలకు పవన్ ఎంపిక

నెల్లికుదురు,అక్టోబర్ 18, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెంది,మునిగలవీడు ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇసంపల్లి పవన్,ఇటీవల పాఠశాల విద్యాశాఖ జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలను నిర్వహించగా,డప్పు వాయిద్యం,పాటల కళారంగంలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి,రాష్ట్రస్థాయికి ఎంపికైయ్యారు.

## పెండింగ్ డిఏలను విడుదల చేయాలి

తొర్రూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త



పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్టియు జిల్లా అధ్యక్షుడు సుధాకరా వారి డిమాండ్ చేశారు,శుక్రవారం తొర్రూరు పట్టణంలోని హైస్కూల్లో టీచర్స్ ఎమ్మెల్సీ లో భాగంగా ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నప్పటికీ పెండింగ్లో ఉన్న డిఏలను విడుదల చేయకపోవడం భాధాకరమన్నారు.అదేవిధంగా పిఆర్సి గడువు ముగిసిప్పటికి ఇప్పటివరకు కొత్త పిఆర్సి విధివిధానాలు ప్రకటించకపోవడం శోచనీయమన్నారు,ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కేబినెట్ సమావేశంలో వెంటనే నాలుగు డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పిఆర్సిని వెంటనే అమలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం లక్ష్మినారాయణ, ఎస్ టియు నాయకులు తాండాల చంద్రప్రకాష్,చంద్రమౌళి,ప్రభాకర్ రావు,పోలోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఎమ్మెల్యేను అవమానపరిస్తే మా సత్తా చూపిస్తాం : ఎల్‌ఎచ్‌పిఎస్

నెల్లికుదురు,అక్టోబర్ 18, ప్రభాతవార్త



గిరిజన ఎమ్మెల్యేను అవమానపరిస్తే గిరిజనులుగా మా సత్తా చూపిస్తామని ఎల్ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు దేవేందర్‌నాయక్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో గిరిజన నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.... ప్రజల మద్దతుతో రాజ్యాంగ బద్ధంగా మండలంలో 50వేల పైచిలుకు మెజారిటీ సాధించిన ఎమ్మెల్యేను తక్కువ చూపుతూ అవమాన పచ్చే విదంగా ఏకపదజాలంతో మాట్లాడిన అగ్రవర్ణనాయకునికి గిరిజనులు తప్పకుండా బుద్ధిచెప్తారన్నారు. వ్యక్తిగతమైనటువంటి ప్రయోజనాలకోసం స్వార్థపూరిత అవకశాల కోసం ఎమ్మెల్యేను దూషించడం సరికాదన్నారు.డబ్బుందనే అహంకారంతో మాట్లాడితే గిరిజనులు చూస్తు ఊరుకోరని,మా దమ్మేందో చూపిస్తామని హెచ్చరించారు. డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,ఎల్ఎచ్‌పిఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సరఫరాలో అంతరాయం

తొర్రూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త

మరమ్మతుల నేపథ్యంలో నేడు మిషన్ భగీరథ నీటి సరఫరాలు అంతరాయం ఏర్పడనుందని మిషన్ భగీరథ ఎస్ ఈ ఏ సురేందర్ తెలిపారు.బొడ్లాడా గ్రామంలోని సంపు హౌస్ పరిధిలో ఉన్న ప్రధాన పైప్ లైన్ మరమ్మతు కారణంగా నెల్లికుదురు,దంతాల పెళ్లి,తొర్రూరు, రాయపర్తి,పెద్దవంగర మండలాల కు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచిపోనుందని తెలిపారు.ఈ మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు అసౌకర్యానికి సహకరించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

## అడిషనల్ కలెక్టర్ కస్తూర్బా పాఠశాలను తనిఖీ


చిన్నగూడూరు,అక్టోబర్18,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్స వ్‌టోప్పో ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అంతా కలియతిరుగుతూ తరగతి గదులను, భోజనశాలను, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మండల అభివృద్ధి అధికారి రామారావు, తహశీల్దారు మహబూబ్‌అలీ, పాఠశాల ఎస్.ఓ లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ వాహనాలను తీసివేయాలి

తొర్రూరు,అక్టోబర్ 18,ప్రభాతవార్త



తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గ్రంథాలయం పార్కింగ్ స్థలంలో పెట్టిన ఎక్సైజ్‌శాఖ వాహనాలను తక్షణమే తీసివేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులె బొల్లం అశోక్ డిమాండ్ చేశారు.శుక్రవారం సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ కు అందజేశారు.అనంతరం అశోక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రంథాలయం ముందు పార్కింగ్ స్థలంలో ఎక్సైజ్ శాఖ వారు పలు కేసులలో సీజ్ చేసిన వాహనాలను గ్రంథాలయం ముందు స్థలంలో పెట్టడం వల్ల గ్రంథాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రియులు వాహనాలు నిలిపేందుకు స్థలం లేక ఎక్కడ వాహనాలు నిలపాలో తెలియక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.అదే వారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లే దారి కావడం వల్ల ఇరుపక్కల వాహనాలు నిలపడంతో వాహనాలకు చలానాలు వేయడమే కాకుండా వాహనాలను తీసుకువెళ్లి కేసులు పెడుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు,ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రంథాలయం ముందు ఉన్న వాహనదారులకు గ్రంథాలయానికి వేచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.లేరియెడల గ్రంథాలయానికి వచ్చే పుస్తక పఠన ప్రియులను పట్టణంలోని ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.వినతి పత్రం తీసుకున్న కమిషనర్ స్పందించి మాట్లాడుతూ తక్షణమే ఆ వాహనాలు తీసివేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్,పెరుమాండ్ల మధుబాబు,కొంపెల్లి వెంకటరెడ్డి,నిమ్మల సోమయ్య,శివరాత్రి యాకన్న,బీమా నాయక్, వీరభద్రం, పురుషోత్తం,మందపురి శ్యామ్,పాష తదితరులు పాల్గొన్నారు.

# రెండు మాసాల్లో పూర్తి రైతు రుణమాఫీ

**రెండు మాసాల్లో పూర్తి రైతు రుణమాఫీ**

**డిసెంబర్ 9న రూ.13వేల కోట్లు పంపిణి**

**గూడూరు బస్టాండ్ పరిశీలించిన ఎంపి బలరాంనాయక్**

**మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్లో ఎంపి**

**ప్రాంగణం సిసి చేసేందుకు హామీ**

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



రాష్ట్రంలో రైతు రుణమాఫీ కింద ఉన్న బకాయిలు రూ.13వేల కోట్లు డిసెంబర్ 9న సోనియా జన్మదినం సందర్భంగా విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ వెల్లడించారు. గూడూరు మండల కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి ఆధ్వర్యంలో పలువురు ఆ పార్టీ నాయకులు ఎంపికి స్వాగతం పలికారు. అనంతరం స్థానిక సమస్యలపై పలువురు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. గూడూరు బస్టాండ్ ప్రాంగణం వర్షం పడితే పూర్తిగా బురదమయమైపోయి ప్రయాణీకులు నానా అవస్తలు పడాల్సి వస్తున్నదని, ప్రాంగణాన్ని సిసి చేయించాలని ఎంపికి విజ్ఞప్తి చేసిన క్రమంలో వెంటనే ఆయన ఈ విషయాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో నేరుగా చరవాణిలో మాట్లాడి పరిస్థితిని వివరించారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వగా సిసి నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయ వివరాల నివేదికను అందజేస్తే నిధులు మంజూరు చేయడానికి మంత్రి సముఖత తెలిపారని ఎంపి బలరాంనాయక్ స్పష్టం చేసారు. అనంతరం ఆయన స్థానిక నాయకులతో కలిసి బస్టాండ్ ప్రాంగణాన్ని పరిశీలించారు. బస్టాండ్‌లో వేచి ఉన్న మహిళా ప్రయాణీకులతో మాట్లాడిన ఎంపి ఉచిత బస్సు ప్రయాణంపై వారి అభిప్రాయాన్ని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ ఆర్థిక భారానికి వెరవకుండా ప్రభుత్వం అమలు చేస్తూ వస్తున్నదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం కొరకు నెలకు రూ.6 వందల కోట్లు, గ్యాస్ సబ్సిడీ కొరకు రూ.10 కోట్లు, పెన్షన్ల కొరకు రూ.6వేల కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదన్నారు. రైతు రుణమాఫీ కింద ఇప్పటికే ప్రభుత్వం రూ.18వేల కోట్లు విడుదల చేసిందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలను ఆపకుండా అమలు చేయడం జరుగుతున్నదని, త్వరలో ఇందిరమ్మ ఇళ్లు కూడా ప్రభుత్వం మంజూరు చేసి ఒక్కో లబ్దిదారుడికి రూ.5లక్షల చొప్పున చెల్లించనుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే పనిగా బిఆర్ఎస్ వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై నానా యాగీ చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లారని, తమ ప్రభుత్వం ఇప్పుడు తిప్పలు పడాల్సి వస్తున్నదన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు వ్యవహారంపై నాయకులు ఎంపి దృష్టికి తీసుకుపోగా ఈ విషయంలో ఎమ్మెల్యే అందరికి న్యాయం చేస్తారన్న నమ్మకం తనకుందంటూ వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మైనారిటీసెల్ రాష్ట్ర నాయకుడు యాకుబ్‌పాషా, కన్నబోయిన వెంకన్న, అమరేందర్‌రెడ్డి, మల్లేష్, వెంకట్‌రెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా మారిన మతోన్మాదం

*కేసముద్రం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



భారతదేశ అభివృద్ధికి మతోన్మాదం గొడ్డలిపెట్టుగా మారిందని, ఫలితంగా ప్రపంచ దేశాల ముందు మన దేశం అవమానాలకు గురవుతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. కేసముద్రంలో శుక్రవారం జరిగిన సిపిఎం 6వ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలులో విఫలవమైందన్నారు. దానిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల్లో తమ ప్రాభవాన్ని కాపాడుకునేందుకు రామ మందిరాన్ని తెరపైకి తెచ్చారన్నారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలు తెచ్చి వాటిపై రైతాంగం చేసిన అలుపెరుగని పోరాటాలతో రైతులకు క్షమాపణలు చెప్పి తప్పించుకున్నారన్నారు. పేదల సంక్షేమం మరచి కార్పోరేట్ కంపెనీలను బాగు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తున్నదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో వెనుకంజలో ఉందన్నారు. మహాసభ ప్రారంభానికి ముందు సీనియర్ నాయకుడు పుట్ట ముత్తయ్య అరుణ పతాకాన్ని ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు గునిగంటి రాజన్న, చాగంటి కిషన్, గొడిశాల వెంకన్న, వేల్పుగొండ సావిత్ర, సూరపు సోమయ్య, ఆకులరాజు, అలువాల వీరయ్య, మార్తినేని పాపారావు, బొబ్బాల యాకుబ్‌రెడ్డి, మోడెం వెంకటేశ్వర్లు, కావటి నర్సయ్య, తాడబోయిన శ్రీశైలం, జల్లె జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ క్రీడాకారుడిని సన్మానించిన ఆటో జెఎసి

*కేసముద్రం, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



ఇటీవల జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించి అంతర్జాతీయ క్రీడలకు ఎంపికైన కేసముద్రం మండలానికి చెందిన ఆటో డ్రైవర్ కుమారుడు షేక్ షాహిద్‌ను ఆటో జెఎసి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటో జెఎసి అధ్యక్షుడు మంద రవికుమార్, జిల్లా అధ్యక్షుడు నలమాస సాయి క్రీడాకారుడు షాహిద్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తోటి ఆటో డ్రైవర్ కుమారుడు అంతర్జాతీయ క్రీడాకారుడిగా ఎదగడం తమకెంతో గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడిగా ఉద్యమ కాలంలో పాల్గొన్న షాహిద్ తండ్రి ఆర్థికంగా ఎంతో నష్టపోయినప్పటికీ క్రీడల్లో కొడుకును ప్రోత్సహించిన తీరు అభినందనీయమన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పెట్టి ఆటోడ్రైవర్ల కడుపులు కొడుతున్నదన్నారు. పేదరికంలో ఉన్న షాహిద్ కుటుంబంపై ప్రత్యేక దృష్టి సారించి క్రీడాకారుడిగా అతనికి ప్రభుత్వం తగిన సహాయసహకారాలు అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఎలు విడుదల చేయాలి

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలని టిజిఎటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేసారు. గూడూరు మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిఓనం 3 స్థానంలో మరో జిఓ జారీ చేయాలని, వెంటనే పిఆర్‌సి ప్రకటించాలని, బకాయి ఉన్న 5 డిఎలను వెంటనే విడుదల చేయాలని, ఇడబ్ల్యుఎస్ చట్టాన్ని సవరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిజిఎటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# అనారోగ్యంతో పంచాయతి కార్మికుడు మృతి

**పరామర్శించిన తహసిల్దార్, ఎంపిడిఓ**

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



గూడూరు మేజర్ గ్రామపంచాయతిలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి మీరాసాబ్ (41)అనారోగ్యానికి గురై శుక్రవారం మృతి చెందాడు. గత కొంత కాలంగా మధుమేహంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న మీరాసాబ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న తహసిల్దార్ (ప్రత్యేకాధికారి) స్వేత, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణలు అతని ఇంటికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అంత్యక్రియల ఖర్చుల కొరకు రూ.10 వేల నగదును మృతుడి భార్యకు అందజేసారు. అదేవిధంగా మాజీ జెడ్పీటీసి ఎండి కాసిం, గ్రామపంచాయతి ఉద్యోగుల సంఘం నాయకులు, కార్యదర్శి భీమానాయక్, సిబ్బంది మీరాసాబ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్ల పంపిణి

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్, షెపర్డ్ అండ్ బేరా సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని ఏపూరు గ్రామంలో శుక్రవారం న్యూట్రిషన్ కిట్లు పంపిణి చేసారు. ఏపూరు గ్రామంలో ఇటీవల పలు కుటుంబాలు విషజ్వరాల బారిన పడిన నేపథ్యంలో వారికి పోషకాహారం అందించేందుకు స్థానికుడు బానోతు రామన్న చొరవతో లయన్స్‌క్లబ్, షెపర్డ్ సొసైటీలు ఇంటింటికి ఈ న్యూట్రిషన్ కిట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ రొయ్యూరు సురేష్, సిఐ బానోతు కాశీరాం, బానోతు చంద, వాంకుడోతు చందులాల్, గోపినాథ్, ఈశ్వర్, సుధాకర్, భద్య, మల్లేషం, తరుణ్, సిద్దు, రాకేష్, లోకేష్, భగత్‌సింగ్, అధ్యరాం పాల్గొన్నారు.

# హైస్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణి

*గూడూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త*



మండలంలోని తీగలవేణి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు తెలుగు సమితి ఆఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణి చేసారు. ఈమేరకు శుక్ర ్ఎ ారం ఆ పాఠశాలలో ఏర్పాటు చ ేసిన కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు విద్యార్థులకు ఈ క్రీడా దుస్తులను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు క్రీడల్లో రాణించాలని, వారు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పోటీలో పాల్గొనేందుకు ప్రోత్సహించడమే తమ లక్ష్యమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో పాటు పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రహదారులపై ఇసుక లారీలను నిలిపితే కేసులు నమోదు చేయండి

**-జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

**-వార్షిక తనిఖీలో భాగంగా వెంకటాపురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**-గంజాయి రవాణా, గుడుంబా తయారీని పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయాలి**

**-మావోయిస్టు కదలికలపై మరింత నిఘా పెంచాలి**

**-ఫిర్యాదుల పట్ల మార్యాదగా ప్రవర్తించాలి, వారికి కనీస సౌకర్యాలు కల్పించాలి**

*ములుగు జిల్లా క్రైం (వెంకటాపురం) ప్రభాతవార్త:*

వార్షిక తనిఖీల్లో భాగంగా వెంకటాపురం పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తనిఖీ చేశారు. స్టేషన్ రిసెప్షన్‌లో గల రికార్డ్స్‌ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల నమోదు, వాటి యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క ఆర్టికల్స్,ఆయుధ సామాగ్రిని, సిబ్బంది యొక్క నైపుణ్యాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ వెంకటాపురం పోలీస్ స్టేషన్ చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలు చత్తీస్‌ఘడ్‌తో అంతరాష్ట్ర సరిహద్దును కలిగి ఉన్నందున గంజాయి రవాణాపై ఎక్కువ దృష్టి సారించాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నందున ప్రజల భద్రతకై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే బాధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదును స్వీకరించిన అనంతరం వారికి వెంటనే రశీదు అందించాలని ఎఫ్‌ఐఆర్ నమోదు, కేసుల దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎస్పీ తెలియజేశారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో గల నమోదు కాబడిన, వదిలివేయబడిన వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ ఉద్యోగం అనేది బాధ్యతతో కూడుకున్నదని



క్రమశిక్షణతో ఉద్యోగం చేయాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కార దిశగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సిఐ కుమార్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు, శిక్షణ (ప్రొజేషనరీ) ఎస్ఐ ఆంజనేయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్స్ పరీక్ష నిర్వహణకు సన్నద్ధం కావాలి

## -టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలో గ్రూప్స్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తూ సన్నద్ధం కావాలని (టీఎస్‌పీఎస్‌సీ) తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఏసీపీ పార్థసారథి పాల్గొన్నారు. నవంబరు 17, 18తేదీలలో నిర్వహించే గ్రూప్3 పరీక్షలు, డిసెంబరు 15, 16తేదీలలో నిర్వహించు గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పలుసూచనలు జారీచేశారు. జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లకు సంబందించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అవసరమైన మౌళిక వసతులు ఉన్నాయో లేవో పరిశీలించాలని, ఈ ప్రక్రియ రేపటిలోగా పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల ధ్రువీకరణ పూర్తయిన తరువాత అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్ల ముద్రణ ప్రారంభించడం జరుగుతుందన్నారు. పరీక్షప్రశ్నపత్రాల ఇతర ముఖ్యమైన సామాగ్రి భద్రపరిచేందుకు స్ట్రాంగ్‌రూమ్‌లను గుర్తించాలని అన్నారు. పరీక్షలు సజావుగా సాగేందుకు వీలుగా జిల్లాలోని ఒక ప్రాంతంలో ఉన్న పరీక్షా కేంద్రాలకు రీజినల్ కోఆర్డినేటర్లను నియమించాలని అన్నారు. గ్రూప్3 పరీక్షకు మూడుపేపర్లు, గ్రూప్2 పరీక్షకు నాలుగు పేపర్లు పెద్ద ఎత్తున సభ్యులు ఉన్న నేపథ్యంలో రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో స్ట్రాంగ్ రూమ్ గుర్తించాలని అన్నారు. రీజనల్ కోఆర్డినేటర్ పరిధిలో అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర స్ట్రాంగ్ రూమ్ ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 3పరీక్షకు 16పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 5615మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు, కలెక్టరేట్‌లో స్ట్రాంగ్‌రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.



# కుల గణనకు కసరత్తు

*మొదటి పేజి తరువాయి:*

కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడంతో ప్రభుత్వము కుల గణనకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈక్రమంలో మార్గదర్శకాలు రూపొందించే పనిలో ప్రభుత్వము నిమగ్నమైంది. రెండు మూడు రోజుల్లో కుల గణనకు సంబంధించి మార్గదర్శకాలు జారీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో అధికారులు కులగననకు కసరత్తు ప్రారంభించారు. ప్రభుత్వము మార్గదర్శకాలు విడుదల చేయగానే 60 రోజుల్లో పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. కుల గణనకు ఎన్యుమరేటర్లు అవసరం. ఈ మేరకు జిల్లా అధికారులు ఎన్యుమరేటర్ల నియామకానికి చర్యలు తీసుకుంటున్నారు. శాఖల వారీగా సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. బీసీ జనాభా ప్రకారం బిసి, ఎస్సీ, ఎస్‌టి, మైనార్టీ ఇతర వర్గాలకు విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించేందుకు వీలుగా కుల గణన చేపట్టాలని ప్రభుత్వము నిర్ణయించింది. అంతేకాకుండా సామాజిక స్థితిగతులు, ఆర్థిక పరిస్థితి తదితర విషయాలను కూడా అంచనా వేసేందుకు కసరత్తు చేస్తున్నారు. కుల గణనలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. మేరకు ఎంతమంది సిబ్బంది అవసరము జిల్లా స్థాయిలో అధికారులు కార్యాచరణను రూపొందిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలలో 29 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. 2011 తర్వాత బీసీ జనాభా పెరిగింది. ఓసిలతో పోలిస్తే బీసీ జనాభా అధికంగా ఉంది. కుల గణన చేయడం ద్వారా పథకాల రూపకల్పనకు ఉపయోగపడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లకు కుల గణన ప్రామాణికం కానుంది. ఇది ఇలా ఉండగా 2011 జనాభా లెక్కల్లో ఎస్సీ ఎస్టీ జనాభా లెక్కించారు. బీసీల లెక్కలను తేల్చలేదు. దశాబ్ద కాలంగా బీసీ సంఘాల నాయకులు పోరాటాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా బీసీ జనాభా లెక్కలు తేల్చాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అన్ని వర్గాల కుటుంబాల వివరాలు సేకరించనున్నట్లు బీసీ కమిషన్ స్పష్టం చేసింది. గడువులోగా సర్వే పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసేందుకు బీసీ కమిషన్ కూడా కార్యాచరణను రూపొందిస్తుంది. ఈ సర్వేలో బీసీలతో పాటు ఎస్సీ ఎస్టీ మైనార్టి అన్ని వర్గాల కుటుంబాల వివరాలను సేకరించేందుకు బీసీ కమిషన్ సిద్దమవుతుంది. జనాభా ఆధారంగా బీసీ రిజర్వేష్ల పెంపు పలుకులాల గ్రూపుల్లో మార్పులు తదితర అంశాలపై ప్రభుత్వానికి సమగ్ర సిఫారసులతో నివేదికలు అందించేందుకు బీసీ కమిషన్ చర్యలు తీసుకుంటుంది. సర్వే నిమిత్తం ప్రభుత్వము 150 కోట్లు కేటాయించింది. ఓటరు జాబితాల ఆధారంగా ఇంటింటి సర్వే చేపట్టాలని నిర్ణయించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేసేందుకు బీసీ కమిషన్ కార్యాచరణను సిద్దం చేస్తుంది. సర్వే నిమిత్తం అవసరమైన యంత్రాంగం బీసీ కమిషన్‌వద్ద లేకపోవడంతో ప్రణాళిక శాఖను నోడల్ విభాగంగా పేర్కొంది. ప్రభుత్వము ఆదేశాలతో ప్రణాళిక శాఖ సమగ్ర కుటుంబ సర్వేకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వేకు 80 వేల మంది ఎన్యుమరేటర్లు, 10,000 మంది సూపర్వైజర్లు అవసరమని అంచనా వేశారు. ఒక్కొక్కరు రోజు కనీసం 15 నుండి 20 కుటుంబాల సర్వే చేస్తారని బిసి కమిషన్ పేర్కొంది. ప్రస్తుతము 54 రకాల వివరాలు సేకరించాలని భావిస్తున్నారు. యాప్ల ఆన్‌లైన్లలో వివరాలు తీసుకోవాలని భావించిన సమగ్ర సర్వే చేసేందుకు కాగిత రూపంలో ఫారాన్ని ఎంపిక చేశారు. న్యాయ వివాదాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. వివరాలను నమోదు చేశాక కుటుంబ సభ్యుల సంతకాలను తీసుకుంటారు. ప్రతిరోజు సర్వే పూర్తి కాగానే వివరాలన్నీ సర్వే పోర్టల్లో నమోదు చేస్తారు ఆయా జిల్లాల కలెక్టర్లు సర్వేను పర్యవేక్షిస్తారు. కొన్ని కులాల గ్రూపులు మార్చాలని డిమాండ్ చేస్తుండడంతో బీసీ కమిషన్ పరిశీలిస్తుంది. సమగ్ర కుటుంబ సర్వేతో వాస్తవాలు స్పష్టమవుతాయి. ఈ ఏడాది డిసెంబర్ వరకు కుల గణన సర్వే కొన సాగనున్నందున ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించడం కష్ట సాధ్యం. ప్రభుత్వం కూడా బీసీలకు ఇచ్చిన హామీ మేరకు కులగనన పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించి బీసీలకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేసేలా ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది.

# గుప్పుమంటున్న గుడుంబా

**గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న తయారీ**

**గుట్టు చప్పుడు కాకుండా తయారీలో వ్యాపారం**

*పరకాల,ప్రభాతవార్త:*

పరకాల డివిజన్ పల్లెల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటుంది.కన్నేళ్లుగా స్థబ్దుగా ఉన్న నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంటోంది.గుడుంబా తయారీదారులు గుట్టుచుప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు.మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద మద్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరలో లబించే గుడుంబా వైపు మరలుతున్నారు.దీంతో పల్లెలతో పాటు పట్టణంలో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.పల్లెల్లో నాటు సారి విచ్చలవిడిగా తయారవుతోంది.ఇటీవల కాలంలో ఎక్సైజ్ అధికారులు దాడులు చేస్తున్న తీరు ఇందుకు నిదర్శనంగా చూడాలి.గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తున్నారు.మారుమూల గ్రామాల్లో గుడుంబా తయారీ జరుగుతున్నట్టు తెలుస్తుంది.ద్విచక్ర వాహనాలపై ఇతర గ్రామాలు పట్టణాలకు సరఫరా చేస్తున్నారు.కొందరు ఆరా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్ద ఎత్తున తయారు చేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.గతంలో గుడుంబా తయారీ పెద్ద ఎత్తున సాగేది.గత బీఆర్ఎస్ హయాంలో తయారీకి అడ్డుకట్ట వేయడానికి నల్ల బెల్లం తయారీని నిషేదించింది.దీంతో సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలకు వివిద ఉపాది అవకాశాలు కల్పించారు.గుడుంబా తయారీపై ఉక్కుపాదం మోపి ఆయా ప్రాంతాల్లో ఉపాది పనులకు పెద్దపీట వేశారు.అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు.అయితే ఇటీవల కాలంలో తిరిగి సారా గుప్పుమంటుంది.ఇప్ప పువ్వుతో పాటు బెల్లం ,కుళ్లిన అరటిపండ్లు ఇతర మత్తు పదార్థాలతో గుడుంబా తయారుచేసి దందా సాగిస్తున్నారు.మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద మద్య తరగతి ప్రజలు నాటు సారా వైపు మల్లుతున్నారు.గుడుంబాను నిరోదించాల్సిన సంబందిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టి పెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నారు.గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు గత రాష్ట్ర ప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలు పథకాలు అమలు చేసింది.అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకొని పల్లెల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు.మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద మద్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం సారాకు అలవాటు పడుతున్నట్టు తెలుస్తుంది.దీంతో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తోంది.క్వార్టర్ మద్యం కొనాలన్నా రూ 150 కు పైగానే ఖర్చువుతుంది.ఇలాంటి సమయంలో తక్కువ ధరలో దొరుకుతున్న గుడుంబా తాగేందుకు మందుబాబులు నాటుసారా వైపు చూస్తున్నారు.పేదలు కూలీలు నివసించే పలు కాలనీల్లో గుడుంబా సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లోనే గుడుంబా అమ్మకాలు గుట్టుచప్పుడు కాకుండా నడుస్తున్నట్టు సమాచారం.నాటు సారా తయారుచేసే వారిపై అధికారులు దృష్టి సారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారువుతుందనే వాదన వినిపిస్తుంది.కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.వర్షాకాలం సీజన్ కావడంతో పంట చేన్ల వద్ద గుట్టుగా తయారు చేస్తున్నారు.అయితే అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు తండాలపై దాడులు నిర్వహించి తయారీ కేంద్రాలను ద్వంసం చేస్తున్నారు.అయినా కఠిన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ యదావిదిగా వ్యాపారం సాగిస్తున్నారు.